DATE: 12-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3 పేజీలు - 08

సంచిక(Issue) : 62 వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

ఆదివారం 12 జూన్, 2022



రాష్ట్రంలో పెరుగుతున్నసైబర్ ఆధారిత నేరాలు అరికట్టేందుకు ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ సెంటర్ 2లో



పల్లెలకు వలసలు మొదలయ్యాయ్ బాన్సువాడ పల్లె ప్రగతిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి

ఢిల్లీ వేదికగా మమతబెనర్జీ మీటింగ్

15న చర్చిద్దాం రమ్మంటూ లేఖలు



కోల్‌కతా,జూన్11():
రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిపై మెల్లగా కదలిక కనిపిస్తోంది. మొన్నటికి మొన్న సోనియా వివిధ పార్టీ నేలతో మాట్లాడేందుకు రంగంలోకి దిగగా తాజాగా మమతా బెనర్జీ కూడా అందుకు సిద్ధం అయ్యారు. ఈ మేరకు ఢిల్లీ వేదికగా 15న విపక్ష పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అధికార ఎన్‌డీఏ కూటమి అభ్యర్థిని ఓడించేందుకు విపక్షాలు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. ఈ మేరకు ఈనెల 15న దిల్లీలో బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సమావేశం ఏర్పాటు చేశారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు భేటీకి హాజరుకావాలని విపక్ష నేతలు, ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. రాష్ట్రపతి ఎన్నికల నగారా మోగిన క్రమంలో దేశంలో రాజకీయాలు మరోమారు వేడెక్కాయి. అధికార ఎన్‌డీఏ పక్షాన్ని నిలువరించేందుకు - మిగతా 2లో



# పచ్చగా ఉన్న దేశంలో మతం చిచ్చు

పంచాయితీ పెట్టుకోవాలని ఏ దేవుడూ చెప్పలేదు

బీజేపీపై మంత్రి కేటీఆర్ ఫైర్

బీజేపీ నేతలేమన్న సత్యహరిశ్చంద్రులా?

ఎంతమందిపై ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు జరిగాయి

మరోమారు ట్విట్టర్ వేదికగా మండిపడ్డ కేటీఆర్

ఖమ్మం,జూన్11 :
భారతీయ జనతా పార్టీపై రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీ శాఖల మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. కులం, మతం పేరిట చిల్లర మల్లర రాజకీయాలు చేస్తూ, పచ్చగా ఉన్న దేశంలో చిచ్చుపెట్టాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. ఆ చిచ్చులో చలి మంటలను కాచుకోని, నాలుగు ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. పంచాయితీలు పెట్టుకోవాలని ఏ దేవుడు కూడా చెప్పలేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా లకారం చెరువుపై నిర్మించిన కేబుల్ వంతెనను మంత్రి పువ్వాడ అజయ్‌తో కలిసి శనివారం మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. రూ. 11.75 కోట్లతో తీగల వంతెనను నిర్మించిన సంగతి తెలిసిందే. అలాగే రఘునాథపాలెంలో రూ. 2 కోట్లతో నిర్మించిన ప్రకృతి వనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ మన దేశంలో ఏం జరుగుతుందో యువత ఆలోచించాల్సిన అవసరం ఉందని మంత్రి కేటీఆర్ సూచించారు. ప్రపంచంలో జరుగుతున్న చర్చ గురించి అందరూ ఆలోచించాలన్నారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం 25 కోట్ల మంది ముస్లిం సోదరులు దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టారని, ఈ విపరీత ధోరణులు ఎందుకు కనిపిస్తున్నాయో అర్థం చేసుకోవాలన్నారు. చిల్లరమల్లర మాటలు మాట్లాడుతున్నది ఎవరో ఆలోచించాలని సూచించారు. కరెంట్, నీళ్లు లేని గ్రామాల గురించి, పిల్లల ఉద్యోగాల గురించి ఆలోచించాలన్నారు. సవ్యమైన పద్ధతుల్లో ముందుకు పోతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ఒకే ఒక్క రోజు రూ. 100 కోట్లతో నిర్మించిన అభివృద్ధి కార్యక్రమాలు ఖమ్మంలో ప్రారంభించుకోవడం - మిగతా 2లో

## కేసీఆర్‌వి పగటికలలు

- తెలంగాణ బీజేపీ ఇంచార్జ్ తరుణ్ చుగ్
- భ్రమలో కేసీఆర్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కేసీఆర్‌వి టైమ్‌పాస్ రాజకీయాలు: బండి



న్యూఢిల్లీ, జూన్ 11:
ప్రజల దృష్టి మళ్లించేందుకే సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల నినాదాన్ని ఎత్తుకున్నారని తెలంగాణ బీజేపీ ఇంచార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. ఫాంహౌస్‌లో కూర్చొని సీఎం కేసీఆర్ పగటి కలలు కంటున్నారని ఆయన మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో వేలాది పార్టీలు ఉన్నాయని,కేసీఆర్ కు కూడా జాతీయ పార్టీ రిజిస్ట్రేషన్ చేసుకునే హక్కు ఉందన్నారు. వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి పుణ్యం కోసం కాశీకి వెళ్లినట్టు కేసీఆర్ తీరుతుందని ఎద్దేవా చేశారు. - మిగతా 2లో

## మరో రెండు రోజుల తరవాతే నైరుతి

పలుప్రాంతాల్లో తగ్గని ఎండవేడి



హైదరాబాద్,జూన్11 :
మరో రెండు రోజుల తర్వాతే తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు రావొచ్చని వాతావరణశాఖ అంచనా వేసింది. గత నెల 29 న కేరళ తీరాన్ని తాకిన రుతుపవనాలు తెలంగాణలోకి ఈ నెల 8 నాటికి ప్రవేశిస్తాయని ఈ శాఖ ముందుగా వేసిన అంచనాలు తప్పాయి. - మిగతా 2లో

## గాంధీ కుటుంబం మీద ఈగ వాలితే మీ అంతు తేలుస్తాం

బీజేపీని హెచ్చరించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్11 :
సీబీఐ, ఈడీలను బీజేపీ తమ అనుబంధ విభాగాలుగా మార్చుకున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీకి భయం పట్టుకుందని, అందుకే మూతపడిన తప్పుడు కేసును మళ్లీ తెరిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీకి ఈడీ నోటీసులు జారీ చేయించారని ఆయన విమర్శించారు. - మిగతా 2లో

### ఆయిల్ ట్యాంకర్ పేలి 8 మంది సజీవ దహనం

నయాగఢ్, జూన్11: ఒడిశాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నయాగఢ్ జిల్లాలో బడాపాండుసర్ లో ఆయిల్ ట్యాంకర్ పేలిన ఘటనలో 8 మంది సజీవ దహనమయ్యారు. వంతెనపై ప్రయాణిస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పేలుడు సంభవించింది. వెంటనే ట్యాంకర్ వంతెనపై నుంచి కింద పడింది. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

## ప్రజానాడి






## ప్రకృతి వ్యవసాయం మరింత ఉధృతం కావాలి

నేలను కాపాడుకుంటూనే వ్యవసాయంలో పురోగమించాలి

ప్రకృతి వ్యయసాయం ద్వారా ఖర్చులను అదుపు చేసుకోవాలి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచన

హైదరాబాద్,జూన్11(): బ్రిటీష్ వారి పాలనలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు వ్యవసాయరంగం కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొన్నదని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. స్వరాజ్య సాధన తర్వాత మన అవసరాలకు అనుగుణంగా దిగుబడి సాధించడంలో పర్యావరణాన్ని అశ్రద్ధ చేశామని, ఈ పరిస్థితుల్లో మళ్లీ ప్రకృతి వ్యవసాయంవైపు రైతులు మొగ్గుచూపడం ఆనందదాయకమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చులను అదుపు చేసుకుని, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించవచ్చున్నారు. ఈ పద్ధతిలో ఏ వస్తువును బయట నుంచి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని, సేంద్రీయ ఎరువులను రైతే తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఇదే సందర్భంలో ప్రభుత్వాలు, మీడియా, శాస్త్రవేత్తలు, ప్రజలు రైతుల పట్ల పక్షపాతం చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయరంగ అభివృద్ధికి ఈ చొరవ అత్యంత ఆవశ్యకమని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. మట్టిసారాన్ని మనుగడకు ఉపయోగపడే ఆహారంగా మార్చే పవిత్ర యజ్ఞమే వ్యవసాయం అన్న ఆయన, ఈ విషయంలో దిగుబడి ఎంత ముఖ్యమో, ప్రకృతి పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. స్వతహాగా రైతు బిడ్డ అయిన ఆయన, - మిగతా 2లో

## ఫ్యాషన్ డిజైనర్ ప్రత్యూష ఆత్మహత్య

- నగరంలో మరో దారుణ ఘఘటన
- ఇది తన జీవితం కాదంటూ సూసైడ్ నోట్



హైదరాబాద్,జూన్11 :
హైదరాబాద్ నగరంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ గరిమెళ్ల ప్రత్యూష ఆత్మహత్య చేసుకుంది. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ప్రత్యూష.. శనివారం ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రత్యూష మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రత్యూష గదిలో కార్బన్‌మోనాక్సైడ్ బాటిల్ లభ్యమైంది. దీంతో ఆమె కార్బన్‌మోనాక్సైడ్ వాయువు పీల్చి మృతి చెందినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. - మిగతా 2లో

## కరోనా టెస్టు అవసరం లేదు

అమెరికా వెళ్లే ప్రయాణీకులకు గుడ్ న్యూస్

తప్పనిసరి నిబంధన ఎత్తివేత



వాషింగ్టన్, జూన్11:
అమెరికా వెళ్లే ప్రయాణీకులకు బైడెన్ సర్కార్ తీపి కబురును అందించింది. విమాన ప్రయాణానికి ఒక రోజు ముందు తప్పనిసరిగా కరోనా టెస్టు చేయించుకోవాలన్న నిబంధనను ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12:01 గంటల నుంచి అమల్లోకి రానుందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ డైరెక్టర్ రోచెల్ వాలెన్స్కీ వెల్లడించారు. ఇందుకోసం సంబంధించి పూర్తి వివరాలతో కూడిన నాలుగు పేజీల ఆర్డర్‌ను జారీ చేశారు. అక్కడ ఎండాకాలం ప్రారంభం కావడం, ఇప్పటికే కరోనా కారణంగా విమానయాన సంస్థలు భారీ నష్టాలు చవిచూడడంతో ఇలాంటి ఆంక్షలు మరోసారి అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో తాజాగా ప్రయాణానికి ఒకరోజు ముందు తప్పనిసరిగా కరోనా టెస్టు చేయించుకోవాలన్న నిబంధనను ఎత్తివేస్తూ నిర్ణయం - మిగతా 2లో

# రాష్ట్రపతి ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి

మొదటిపేజీ తరువాయి..

బలమైన అభ్యర్థిని బరిలో నిలిపేందుకు పలు విపక్ష పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఈ క్రమంలోనే దేశంలోని విపక్ష నేతలు, ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. రాష్ట్రపతి ఎన్నికలకు సంయుక్త వ్యూహాన్ని రూపొందించేందుకు15న దిల్లీలో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని కోరారు.మధ్యాహ్నం 3గంటలకు దిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అధ్యక్ష ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసేందుకు ఈ భేటీకి హాజరుకావాలని మమత పిలుపునిచ్చారు. బలమైన అభ్యర్థిని బరిలో నిలపాలనే లక్ష్యంతో విపక్ష నేతలు, ముఖ్యమంత్రులతో దీదీ సమావేశమవుతారని తృణమూల్ కాంగ్రెస్ తెలిపింది. మేరకు 22 మంది విపక్ష నేతలు, ముఖ్యమంత్రులకు లేఖ రాశారు మమత. అందులో ముఖ్యమంత్రులు.. అరవింద్ కేజీవ్రాల్, పినరయి విజయన్, నవీన్ పట్నాయక్, కేసీఆర్, ఎంకే స్టాలిన్, ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్, భగవంత్ మాన్‌లు ఉన్నారు. వారితో పాటు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీకి సైతం ఆహ్వాన లేఖను పంపించారు. ÷ాష్ట్రపతి ఎన్నికలపై ఇటీవల ప్రకటన చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. జులై 18న పోలింగ్ నిర్వహిస్తారు. జులై 25న కొత్త రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం ఉంటుంది. ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు, ఎమ్మెల్యేలు మొత్తం 4,809 మంది ఉన్నారు.

వారి ఓటు విలువ దాదాపు సమానంగానే ఉంది. దీంతో 15న ఉమ్మడి అభ్యర్థిపై వివిధ పార్టీల నేతలు తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంది.



## పచ్చగా ఉన్న దేశంలో మతం చిచ్చు

మొదటిపేజీ తరువాయి..

సంతోషంగా ఉందని కేటీఆర్ తెలిపారు. గతంలో మురికి కూపంగా ఉన్న లకారం చెరువును అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. లకారం చెరువు వద్ద తీగల వంతెనను ఏర్పాటు చేయడం వల్ల రోజుకు 2 వేల మంది అక్కడికి వచ్చి ఆహ్లాదంగా గడుపుతున్నారన్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి మరో కార్పొరేషన్‌లో జరగడం లేదని గుర్తు చేశారు. ఖమ్మం నగరాన్ని నెంబర్‌వన్‌గా మార్చాలన్నది మంత్రి అజయ్ లక్ష్యమని స్పష్టం చేశారు.

అభివృద్ధిని చూడలేక అసూయతో కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 1987లో భారతదేశం ఆర్థిక పరిస్థితి, చైనా ఆర్థిక పరిస్థితి ఒకేలా ఉండేదన్నారు. కానీ 35 ఏండ్ల తర్వాత చూస్తే చైనా 16 ట్రిలియన్ డాలర్లతో ముందుకు దూసుకుపోతే. మనం మాత్రం 3 ట్రిలియన్ డాలర్లతో వెనుకబడిపోయామన్నారు. పేదల సంక్షేమం, దేశ పురోగతి, అభ్యున్నతి, ఎదిగిన దేశాలతోనే మా పోటీ అని చైనా ప్రకటించి, అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. ప్రపంచంలోనే నంబర్ వన్‌గా చైనా ఎదిగిందన్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా భాజపాపై మరోసారి విరుచుకుపడ్డారు. కమలం నేతలంతా సత్య హరిశ్చంద్రులు, వారంతా ఆయన వారసులా అని ప్రశ్నించారు. 8 ఏళ్ల పాలనలో భాజపా నేతలు, వారి బంధువులపై ఎన్నిసార్లు ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు జరిగాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు ట్విటర్ వేదికగా కేంద్ర సర్కార్ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలపైనా ప్రశ్నించారు. 8 ఏళ్లలో మోదీ సర్కార్ ఇచ్చిన హామీలు.. నెరవేర్చిన వాటి గురించి నిలదీశారు. తాజాగా మరోసారి కమలదళంపై మంత్రి కేటీఆర్ విరుచుకుపడ్డారు. భాజపా నేతలపై ఎన్ని ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు జరిగాయని కేటీఆర్ ప్రశ్నించారు. వారి బంధువులపై ఎన్నిసార్లు రైడ్స్ జరిగాయని అడిగారు. 8 ఏళ్ల పాలనలో ఎంతమందిపై దాడి చేసి.. ఎందరిపై చర్యలు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాషాయ నేతలంతా సత్య హరిశ్చంద్రులు, ఆయన వారసుల్లా ఫీలవుతున్నారని ధ్వజమెత్తారు. జస్ట్ ఆస్కింగ్ అనే హాష్ ట్యాగ్‌తో ట్విటర్‌లో ఆయన ప్రశ్నలు సంధించారు.

## గాంధీ కుటుంబం మీద ఈగ వాలితే మీ అంతు తేలుస్తాం

మొదటిపేజీ తరువాయి..

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండుసార్లు ప్రధాని, రాష్ట్రపతి పదవులను అధిరోహించే అవకాశం వచ్చినా తిరస్కరించిన సోనియా గాంధీని ఈడీ కార్యాలయానికి రావాలంటూ నోటీసులు జారీ చేయడం అవమానించడమేనని అన్నారు. గాంధీ కుటుంబం మీద ఈగ వాలినా బీజేపీ నేతల అంతు తేలుస్తామన్నారు. ఈ మేరకు మోదీకి హెచ్చరిక పంపాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. ఈ నెల 13న అన్ని రాష్ట్రాల ఈడీ ఆఫీసుల ఎదుట కాంగ్రెస్ నిరసన తెలుపుతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈడీ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి బషీర్‌బాగ్‌లోని ఈడీ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించడం తోపాటు ఈడీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. గాంధీ కుటుంబాన్ని ఎవరు అవమానించాలని చూసినా వారి గుడ్లు పీకి గోలీలు ఆడుకుంటామని హెచ్చరించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు 335 రోజులు కష్టపడితే తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని చెప్పారు. ఇక గ్రేటర్ పరధిలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై అఘాయిత్యాలపై ఈనెల 15 అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్, బీజేపీలను ఆహ్వానిస్తామని తెలిపారు. రైతు రచ్చబండ కార్యక్రమం కార్యక్రమంలో మరింత స్పీడ్ పెంచాలని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## గాంధీ కుటుంబం మీద ఈగ వాలితే మీ అంతు తేలుస్తాం

మొదటిపేజీ తరువాయి..

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండుసార్లు ప్రధాని, రాష్ట్రపతి పదవులను అధిరోహించే అవకాశం వచ్చినా తిరస్కరించిన సోనియా గాంధీని ఈడీ కార్యాలయానికి రావాలంటూ నోటీసులు జారీ చేయడం అవమానించడమేనని అన్నారు. గాంధీ కుటుంబం మీద ఈగ వాలినా బీజేపీ నేతల అంతు తేలుస్తామన్నారు. ఈ మేరకు మోదీకి హెచ్చరిక పంపాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. ఈ నెల 13న అన్ని రాష్ట్రాల ఈడీ ఆఫీసుల ఎదుట కాంగ్రెస్ నిరసన తెలుపుతామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈడీ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి బషీర్‌బాగ్‌లోని ఈడీ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించడం తోపాటు ఈడీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. గాంధీ కుటుంబాన్ని ఎవరు అవమానించాలని చూసినా వారి గుడ్లు పీకి గోలీలు ఆడుకుంటామని హెచ్చరించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ శ్రేణులు 335 రోజులు కష్టపడితే తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని చెప్పారు. ఇక గ్రేటర్ పరధిలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై అఘాయిత్యాలపై ఈనెల 15 అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్, బీజేపీలను ఆహ్వానిస్తామని తెలిపారు. రైతు రచ్చబండ కార్యక్రమం కార్యక్రమంలో మరింత స్పీడ్ పెంచాలని కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మరో రెండు రోజుల తరవాతే నైరుతి

మొదటిపేజీ తరువాయి..

వాతావరణశాఖ రాష్ట్ర అధికారి శ్రావణి మాట్లాడుతూ .... ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పలు ప్రాంతాల్లో అయిదారు డిగ్రీలు అదనంగా పెరగడంతో అధిక వేడి, ఉక్కపోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నైరుతి రుతుపవనాల రాకలో ఆలస్యం కారణంగా జూన్ రెండోవారంలోనూ ఈ పరిస్థితి కొనసాగుతోందని చెప్పారు. తెలంగాణకు రుతుపవనాలు రావాలంటే ముందుగా కర్నాటక, రాయలసీమల్లో విస్తారంగా వర్షాలు కురవాలి కానీ ఇప్పుడు ఆయా ప్రాంతాల్లో ఎండలు కాస్తున్నాయని, తెలంగాణలోనే అక్కడక్కడ చిరుజల్లులు, అసాధారణ ఎండలతో మిశ్రమ వేడి వాతావరణం ఉన్నట్లు శ్రావణి తెలిపారు. మరో 2 రోజుల తర్వాత తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు రావొచ్చని తాజా అంచనా వేశారు. ఇదిలావుంటే విశాఖజిల్లా సబ్బవరంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని పెద గొల్లలపాలెం గ్రామంలో పంటలు నేలకొరిగాయి. తమకు ఈసారి తీవ్ర నష్టం వాటిల్లినట్లు దాసరి అచ్చిబాబు, బత్తిన తాతారావు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ÷ంచంగిపుట్టు: ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల వరి పంటకు నష్టం వాటిల్లింది. పంట చేతికొచ్చే సమయంలో ఇలా జరగడంతో తాము నష్టపోయామని రైతులు చెబుతున్నారు. లక్ష్మీపురం, రంగబయలు, బుంగపుట్, బూసిపుట్, వనుగుమ్మ పంచాయతీల్లో కురిసిన వర్షానికి వరి పంటలు అధికంగా పాడయ్యాయి. రైతులు అందోళన చెందుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం మరింత ఉధృతం కావాలి

మొదటిపేజీ తరువాయి..

చిన్నతనం నుంచి తమ తాతగారు చేసే పర్యావరణ హిత వ్యవసాయాన్ని చూస్తూ పెరిగానని, ఆ తర్వాత వచ్చిన మార్పులు తనను కాస్తంత ఆందోళనకు గురి చేశాయని, ఇప్పుడు మళ్ళీ క్రమంగా పర్యావరణ హితమైన ప్రకృతి వ్యవసాయంవైపు రైతులు మళ్ళుతుండడం ఆనందదాయకమని మార్గాలు కూడా సమకూరుతాయన్న ఉపరాష్ట్రపతి, వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకున్న రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారే తప్ప, అనుబంధ రంగాల మీద దృష్టి పెట్టిన వారెవ్వరూ ఇబ్బందులు ఎదుర్కోలేదని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సాంకేతికత మీద కూడా దృష్టి కేంద్రీకరించాలన్న ఉపరాష్ట్రపతి, తృణధాన్యాలు, పప్పు ధాన్యాల




తెలిపారు. రైతునేస్తం పబ్లికేషన్ వారు ప్రచురించిన ప్రకృతిసైన్యం పుస్తకాన్ని హైదరాబాద్ లోని మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. సంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు మళ్లీ పట్టం కడుతూ, విజయాలు సాధించిన 100 మంది రైతుల విజయ గాథలను పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమన్న ఆయన, ప్రచురణకర్త యడ్లపల్లి వెంకటేశ్వరరావుకి, పుస్తక రచయిత ప్రసాద్ కి అభినందనలు తెలిపారు. విద్యుత్, నీటి విషయంలో కూడా వాడకాన్ని తగ్గించి, పెట్టుబడిని తగ్గించుకో వచ్చని, పెట్టుబడి తగ్గిందంటే రైతు లాభం పెరిగినట్టేనని తెలిపారు. ప్రస్తుతం సేంద్రీయ పంటలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలోనూ ఇది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.రైతులు ప్రకృతి వ్యవసాయానికి పూర్తిగా అలవాటు పడలేదన్న ఉపరాష్ట్రపతి, ఒక్కసారిగా పూర్తి ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి కేంద్రీకరించకుండా, క్రమంగా భూమిలో కొంత భాగాన్ని ఇందుకోసం కేటాయిస్తూరావలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి కావలసిన ద్రావకాలు, బయో ఎరువులు కూడా కొనుగోలు చేయాల్సిన పరిస్థితుల్లో రైతులు ఉన్నారన్న ఆయన, ఈ పరిస్థితి మారాలంటే పశు సంపదనే దేశ సంపదగా భావించిన మన పెద్దల దృష్టి కోణాన్ని ఆకళింపు చేసుకోవాలని సూచించారు. పశువులను పెంచుకోవడం ద్వారా వ్యవసాయానికి కావలసిన ఎరువులు ఉచితంగా లభించడమే గాక, పాలు వంటి అదనపు ఆదాయ మీదే కాకుండా రైతులు చిరు ధాన్యాల మీద కూడా దృష్టి సారించాలని సూచించారు.

చిరుధాన్యాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తిని వినియోగించుకోవాలన్న ఆయన, ప్రకృతి వ్యవసాయం విషయంలో మరింత పరిశోధన జరగాల్సి ఉందని, శాస్త్రీయ పరిశోధనతో పాటు, ఆచరణాత్మక అనుభవాల ద్వారా దీన్ని దేశ వ్యాప్తంగా విస్తృతం చేయవలసి అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో స్వీకరించాల్సిన అవసరం ఉందన్న ఉపరాష్ట్రపతి, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, పరిశోధన కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాల మధ్య దైనందిన సజీవ సంబంధాలు నెలకొల్పాలని తెలిపారు. ప్రకృతి సేద్యం విషయంలో మరిన్ని పరిశోధనలు జరగడమే గాక, వాటి క్షేత్ర స్థాయి అమలుకు చొరవ మరింత పెరగాలని సూచించారు. పార్లమెంట్, పార్టీలు, ప్రణాళికా సంఘాలు, నీతి ఆయోగ్, పత్రికలు, ప్రసార మాధ్యమాలు అన్నీ వ్యవసాయ రంగం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఆయన, యువత కూడా ఇందులో భాగస్వాములు కావాలని సూచించారు.కార్యక్రమం ప్రారంభంలో ఏర్పాటు చేసిన ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో నార్మ్ సంచాలకులు శ్రీనివాస రావు, తెలంగాణ రాష్ట్ర పశుసంవర్థక శాఖ సంచాలకులు డా. ఎస్.రామచందర్, రైతునేస్తం పబ్లికేషన్స్ వ్యవస్థాపకులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు సహా పలువురు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా టెస్టు అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నట్లు అధికారి తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఈ నిబంధనను తొలగించినా.. 90 రోజులకు ఒకసారి ఈ విషయంలో సమీక్ష నిర్వహిస్తామని సీడీసీ వెల్లడించింది. ఇక సీడీసీ నిర్ణయం అనేది సైన్స్, అందుబాటులో ఉన్న డేటాపై ఆధారపడి ఉంటుందని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ సెక్రటరీ జేవియర్ బెకెర్రా చెప్పారు. యూరప్, ఇతర ప్రాంతాలలోని చాలా దేశాలు ఇప్పటికే ప్రయాణానికి ముందు కరోనా టెస్టు చేయించుకోవాలనే షరతును తొలగించాయి. ఈ నేపథ్యంలోనే అగ్రరాజ్యం కూడా తాజాగా ఈ నిబంధనను సడలించడంపై ప్రయాణీకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బైడెన్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంపట్ల విమానయాన సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం తమకు ఎంతోగాను లబ్ది చేకూరుస్తుందని డెల్టా ఎయిర్ లైన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్ బాస్టియన్, జెట్‌బ్లూ ఎయిర్‌వేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాబిన్ హేస్ తెలిపారు. ఇన్నాళ్లు ఈ నిబంధన కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు.

## టీటీడీకి నయనతార-విఘ్నేశ్ శివన్ క్షమాపణలు

### తెలియక చేసిన తప్పుకు క్షమించాలని లేఖ

చెన్నై,జూన్11: తిరుమల తిరుమాడ వీధుల్లో చెప్పులు వేసుకుని వివాదానికి కారణమైన నూతన జంట నయనతార-విఘ్నేశ్ శివన్ క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఈ వివాదంపై వివరణ ఇస్తూ విఘ్నేశ్ శివన్ ఓ లేఖను విడుదల చేశారు. ఆ సమయంలో తమ కాళ్లకు చెప్పులు ఉన్న సంగతి గుర్తులేదని చెప్పుకొచ్చారు. దేవుడిపై తమకు అపారమైన నమ్మకం, భక్తి ఉందని తాము తెలియక చేసిన తప్పుకు క్షమించాలని కోరారు. 'తిరుమలలోనే పెళ్లి చేసుకోవాలని ఎంతోకాలంగా అనుకున్నాం. ఈ క్రమంలోనే గడిచిన 30 రోజుల్లోనే 5



సార్లు తిరుమల కొండపైకి వచ్చాం. కాకపోతే కొన్ని అనివార్య కారణాల వల్ల అది సాధ్యం కాకపోవడంతో మహాబలిపురంలో చేసుకోవాల్సి వచ్చింది. పె÷-లళైన వెంటనే మండపం నుంచి నేరుగా తిరుమలకు వచ్చి స్వామి కల్యాణం వీక్షించి ఆశీస్సులు తీసుకోవాలనుకున్నాం. అదే విధంగా శుక్రవారం స్వామివారి దర్శనం చేసుకున్నాం. దర్శనం అనంతరం మా పెళ్లి ఇక్కడే జరిగిందనే భావన కలగడం కోసం ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఆలయ ఆవరణలో ఫొటోషూట్ చేసుకోవాలనుకున్నాం. కాకపోతే ఆసమయంలో ఆలయ ఆవరణలో భక్తులు ఎక్కువగా ఉండటం వల్ల వెళ్లిపోయి మళ్లీ తిరిగి అక్కడికి వచ్చాం. ఫొటోషూట్ వెంటనే పూర్తి చేయాలనే గందరగోళ పరిస్థితుల్లో మా కాళ్లకు చెప్పులు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోయాం. దేవుడిపై మాకు అపారమైన నమ్మకం ఉంది. మేము ఎంతగానో ఆరాధించే స్వామి వారిని అవమానించడానికి ఇలా చేయలేదు. దయచేసి మమ్మల్ని క్షమించండి' అని విఘ్నేశ్ శివన్ లేఖ ద్వారా వివరణ ఇచ్చారు. ఏడేళ్ల నుంచి ప్రేమలో ఉన్నసినీ నటి నయనతార-విఘ్నేశ్ శివన్ తమిళనాడులోని మహాబలిపురంలోని ఓ ప్రముఖ హోటల్‌లో గురువారం వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. శుక్రవారం ఉదయం నయనతార-శివన్ తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఈ దంపతులు ఆలయం ఎదుట ఫొటోషూట్ తీయించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మాడ వీధుల్లో పాదరక్షలతో తిరిగారు. గుర్తించిన భక్తులు పెద్దఎత్తున అక్కడికి చేరుకొని, అభ్యంతరం తెలిపారు. మాడ వీధుల్లో పాదరక్షలతో తిరగడం, అనుమతుల్లేకుండా ఫొటోషూట్ నిర్వహించడంపై సీవీఎస్‌వో నరసింహప్రసాద్ చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ ఆధారిత నేరాలు

### అరికట్టేందుకు ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ సెంటర్

డీజీపి మహేందర్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూన్11(): రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ ఆధారిత నేరాలను మరింత సమర్థ వంతంగా కట్టడి చేసేందుకుగాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ విభాగాన్ని ప్రారంభిస్తున్నట్టు డీజీపి మహేందర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిత విభాగాలు,రాష్ట్రంలోని ప్రముఖ ఐటి సంస్థలు, ఎఎ÷, ఎఃఓ లాంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ఈ సెంటర్ ఆఫ్ ఎక్సేలన్స్ ను త్వరలో ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.గచ్చిబౌలి ఇండియన్ స్కూల్ ఆఫ్



బిజినెస్ లో సైబర్ సేఫ్టీ, నేషనల్ సెక్యూరిటీ అనే అంశంపై జరిగిన ఒక రోజు జాతీయ సదస్సు ముగింపు సమావేశానికి డీజీపి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నిరోధంపై రూపొందించిన చైతన్య, అవగాహన పోస్టర్లను డీజీపి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ పోలీస్ కీలక పాత్ర పోషిస్తోందని, దీనిలో భాగంగానే రాష్ట్రంలోని 800 లకు పైగా పోలీస్ స్టేషన్లలో శిక్షణ పొందిన పోలీస్ ఆఫీసర్లను సైబర్ వారియర్లుగా నియమించామని తెలిపారు. జిల్లా, కమిషనరేట్, రాష్ట్ర స్థాయిలోను సైబర్ క్రైం ఇన్వెస్టిగేషన్ యూనిట్ లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మరో మూడేళ్ళలో దేశంలో సెల్ ఫోన్ వినియోగ దారుల సంఖ్య ఒక బిలియన్ కు చేరుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ప్రతీ ఒక్కరిదీ డిజిటల్ లైఫ్ అయిందని, ఇదే స్థాయిలో కూడా సైబర్ నేరాల గ్రాఫ్ కూడా గణనీయంగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైం అనేది వ్యక్తులనే కాకుండా ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య, వ్యాపార, సేవా రంగాలకు ముప్పుగా పరిణమించిందని తద్వారా దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందని డిజిపి పేర్కొన్నారు. ఈ సైబర్ క్రైం సవాళ్లను ఎదుర్కొనేందుకు గాను మొత్తం పోలీస్ వ్యవస్థనే పటిష్ట పరుస్తున్నామని తెలిపారు. దీనిలోభాగంగా,ఇప్పటికే తెలంగాణ సైబర్ క్రైమ్ కోర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించామని తెలిపారు. ఇది, నేర నిరోధంలో కీలక పాత్ర వహిస్తోందని అన్నారు.దేశంలోని అన్ని ఆర్థిక పరమైన వ్యవహారాలన్నీ డిజిటలైజ్ చేసినందున,ఇదే స్థాయిలో సైబర్ నేరగాళ్లు వీటిని లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు. ఇటీవల నగరంలో ఒక బ్యాంక్ ద్వారా రూ.20 కోట్లు తరలించిన అంశాన్ని ఉదహరిస్తూ, మరో పదేళ్ళలో ఎదురయ్యే సైబర్ క్రైమ్ లను గుర్తిచి దాని కనుగుణంగా తగు నివారణను సూచించేందుకు ఈ సైబర్ సెక్యూరిటీ సెంటర్ ఆఫ్ ఎక్సేలెన్సీ పనిచేస్తుందని అన్నారు.

## ఫ్యాషన్ డిజైనర్ ప్రత్యూష ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా, ఫ్యాషన్ డిజైనర్‌గా ప్రత్యూష గుర్తింపు పొందారు. బాలీవుడ్, టాలీవుడ్‌లో ప్రముఖ హీరోయిన్లకు ప్రత్యూష డ్రెస్‌లు డిజైన్ చేశారు. దేశంలోని 30 మంది ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్స్‌లో ప్రత్యూష ఒకరుగా గుర్తింపు ఉంది. రిటైర్డ్ ఐఆర్ఎస్ కృష్ణారావు కుమార్తె ప్రత్యూష. ప్రత్యూష ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్ రాసింది. తల్లి దండ్రులకు భారం కాలేనని, క్షమించండి అంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. తాను కోరుకున్న జీవితం ఇది కాదని లేఖలో పేర్కొంది. శుక్రవారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని సొంతింటి నుంచి బోటిక్‌కు వచ్చిన ప్రత్యూష.. అక్కడకు కేవలం ఒక బ్యాగ్‌తోనే వెళ్లింది. తనను ఎవరూ డిస్టర్బ్ చేయవద్దని లోపలికి వెళ్లేముందు వాచ్‌మెన్‌కు ప్రత్యూష చెప్పినట్లు తెలుస్తోంది. స్నానాల గదిలో ప్రత్యూష మృతదేహం లభ్యం అయ్యింది. ప్రస్తుతం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో ఆమె నివాసముంటోంది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కార్బన్ మోనాక్సైడ్ పీల్చి ప్రత్యూష ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. స్నానాల గదిలో కార్బన్ మోనాక్సైడ్ పీల్చి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. చలనచిత్ర రంగంలో ప్రముఖులకు ఫ్యాషన్ డిజైనర్‌గా ప్రత్యూష పనిచేస్తోంది. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## కేసీఆర్ ప్రధాని అయితే తప్పేంటి

హైదరాబాద్, జూన్11(): గుజరాత్ సీఎంగా పనిచేసిన మోడీ ప్రధాని పదవి చేపట్టినప్పుడు, తెలంగాణ సీఎంగా ఉన్న కేసీఆర్ దేశానికి పీఎం అయితే తప్పేంటని పీయూసీ చైర్మన్, ఆర్మూరు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రశ్నించారు. త్వరలో సీఎం కేసీఆర్ జాతీయ పార్టీ పెడుతున్నారని జీవన్‌రెడ్డి చెప్పారు. టీఆర్ఎస్ ఎల్పీలో గురువారం మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మూడో సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇక గవర్నర్ తమిళిసై రాజ్ భవన్ లో ప్రజాదర్బార్ నిర్వహించడాన్ని జీవన్ రెడ్డి తప్పుబట్టారు. రాజ్‌భవన్‌ను రాజకీయ భవన్‌గా మార్చారని విమర్శించారు. గవర్నర్ ప్రజాదర్బార్ నిర్వహించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో ఎక్కడా లేని సంప్రదాయాన్ని తమిళిసై ఇక్కడ తీసుకొస్తున్నారన్నారు. అది ప్రజాదర్బార్ కాదని, పొలిటికల్ దర్బార్ అని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థపై ప్రధాని మోడీ చెప్పేదొకటి చేసేదొకటని చెప్పారు. సీఎంగా ఉన్నప్పుడు ఒకలా, ప్రధాని అయిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్‌లుగా రాజకీయాలకు సంబంధంలేని వ్యక్తులను నియమించాలని గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు మోడీ అన్నారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి చెందిన తమిళిసైని రాష్ట్రానికి గవర్నర్‌గా నియమించడం మోడీ చెప్పిన నియమానికి విరుద్ధమన్నారు. తమిళిసైకి రాజకీయాలు చేయాలని ఉంటే బండి సంజయ్ స్థానంలో బీజేపీ అధ్యక్షురాలిగా రావాలన్నారు. గవర్నర్‌గా ఉండి రాజకీయాలు చేయడానికి తాము వ్యతిరేకమని తెలిపారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బీజేపీ కుట్రలకు తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీ మహిళా నేతలతో దర్బార్ పెడితే అది మహిళా దర్బార్ అవుతుందా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ నేతలపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు జరగడం లేదని, వారేమైనా సత్యహరిశ్చంద్రులా అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్ చెప్పిన సంగతిని ప్రస్తావించారు. .



## గడప గడపకు భాజపా ప్రచారం

**మల్యాల జూన్ 11 (ప్రజామంటలు):** మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కరపత్రాల రూపంలో గడప గడపకు భాజపా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, ఎంపీటీసీ రాచర్ల రమేష్, మండల అధికార ప్రతినిధి రాచర్ల నరేష్,పట్టణ అధ్యక్షుడు జనగాం రాములు, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,కరబూజ చక్రం గౌడ్, కొండూరు సతీష్, హర్షవర్ధన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మేకలగట్టు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**జనగామ జూన్ 11 (ప్రజామంటలు):** మేకలగట్టు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అనంతరం మహా అన్నదానంలో జనగామ డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....జనగామ



జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లని దీవెన అందరిపై ఉండాలని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జనగామ జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పండుగ చందర్, పెద్దలు వంగాల చంద్రయ్య, వంగాల బిక్షపతి, పండుగ చిన్న సాయిలు, వంగాల యాదగిరి, పెద్దమ్మ గుడి చైర్మన్ శ్రీకాంత్, సంపత్, అశోక్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రగతిలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములో 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 43, 13, 30 వార్డులలో వార్డులను సందర్శించి, పారిశుధ్య పనులను, డ్రైనేజీలు పరిశీలించి హరిత హారం కార్యక్రమంలో భాగంగా



మొక్కలు నాటి అనంతరం సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ ఫిర్దిస్ తరున్నం, కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, ఏఈ సత్య నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, బండారి నరేందర్, మైనార్టీ యూత్ అధ్యక్షులు ముఖీం, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఫిరోజ్, నాయకులు జమీల్, మోహన్, రవి, జావిద్, పట్టణ యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి, ప్రధాన కార్యదర్శి శరత్ రావు, ఎఫ్సి ఎస్ డైరెక్టర్ పవన్, పవన్, పొచాలు, గణేష్, జావీద్, కూతురు శేఖర్, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ ఆకుల రజిత - వెంకన్న దంపతుల కూతురు వివాహ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. హాజరైన టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు



## నెరేళ్లలో పల్లె ప్రగతి

**ధర్మపురి జూన్ 11 (ప్రజామంటలు):** మండలంలోని నేరేళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఐదవ విడత పల్లె ప్రగతి అభివృద్ధి పనులలో భాగంగా జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత మొక్కను నాటారు. అనంతరం నేరేళ్ల, గోవిందుపల్లె గ్రామాలలో జరుగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, శానిటేషన్, పల్లె ప్రకృతి వనం, నేరేళ్ల క్రీడా ప్రాంగణము అభివృద్ధి పనులను పర్యవేక్షించి వారికి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎంపిపి ఎడ్ల చిట్టి బాబు, జడ్పిటిసి బత్తిని అరుణ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, డిఎల్పిఓ కనక దుర్గ, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఏపిఓ సుజన్, ఇరుగ్రామాల సర్పంచ్, స్పెషల్ ఆఫీసర్, పంచాయితి కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం పేదల పక్షపాతి

**కొన్ని దేశాలతో కలసి ప్రతిపక్ష పార్టీల కుట్రలు**

**రాష్ట్రంలో కుటుంబపాలనను తరిమికొట్టాలి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**సికింద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి పేదల సంక్షేమ పథకాలు ఒక్క మన దేశంలోనే ఉన్నాయని, ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్ర



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఏటా లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని కేంద్ర టూరిజం, కల్చర్, నార్త్ , ఈస్టర్న్ రీజియన్ డెవలప్మెంట్ శాఖల మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన బన్సీలాల్ పేట లోని చారిత్రక మెట్ల బావిని పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... మన్కీ బాత్‌లో స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రస్తావించిన మెట్ల బావిని భావి తరాలకు కానుకగా ఇవ్వడానికి నిర్ణయించి, మెట్లబావి అభివృద్ధి పనులను చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 8 ఏండ్లు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఇంటింటికి సంక్షేమ, అభివృద్ధి పనుల ప్రచారం చేస్తూ, ప్రజల మద్దతు కూడగట్టేందుకు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కరోనా పాండమిక్ లో పేదలకు ఉచితంగా కేంద్రం బియ్యాన్ని అందచేసిందని తెలిపారు. ఇంటింటికి టాయిలెట్, గ్యాస్ కనెక్షన్లను అందచేస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ స్కీం కింద ప్రతి ఏటా రూ. 5 లక్షల మేర ఆరోగ్య సేవలను పేదలకు కల్పిస్తున్నామని తెలిపారు. వాజ్పేయి హాయంలో బలోపేతం అయిన మహిళా పొదుపు సంఘాలకు నేడు రూ 20 లక్షల వరకు మ్యాచింగ్ గ్రాంట్ను అందచేస్తున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో దేశంలో కేవలం రెండు మాత్రమే సెల్ఫోన్లు తయారుచేసే కంపెనీలు ఉండేవని, కాని నేడు 200 పైగా ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయని, ప్రపంచంలోనే మొబైల్ ఫోన్లు ఉత్పత్తి చేసే రెండవ స్థానం మనదేనని వివరించారు. దీనివలన నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు. దేశంలో కొన్ని ప్రతిపక్ష పార్టీలు, కొన్ని విదేశాలతో కలసి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించి, శాంతిభద్రతల సమస్యలను సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నాయని మంత్రి ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబపాలన, ఫాంహౌజ్ పాలన తొలగిపోవాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

# పల్లె ప్రగతితో గ్రామాల అభివృద్ధి

**– జడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

**ధర్మపురి జూన్ 11 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత పల్లెప్రగతి కార్యక్రమంలో



భాగంగా శనివారం నేరల్ల మరియు గోవిందు పల్లె గ్రామంల్లో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ప్రజాప్రతి నిధులతో పల్లె ప్రగతిని ప్రారంభించారు. ఈ సందర్భంగా 9 వ రోజు పల్లె ప్రగతి లో భాగంగా సోక్ పిట్స్ , పారిశుధ్య పనులు మరియు పల్లే ప్రకృతి వనంను పరిశీలించిన జిల్లా జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ.... గ్రామాల్లో పరిశుభ్రతను పెంచడం, ఆగిపోయిన పనులను పూర్తిచేయడానికి ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చెప్పట్టడం జరుగుతుందన్నారు. 15 రోజుల పాటు అధికారులు గ్రామాల్లో ఉంటే కొంతమేర సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న ఆలోచనతో పల్లె ప్రగతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పల్లె ప్రగతి తో అపరిష్కృతంగా ఉన్న పనులు పూర్తి అవుతాయని ఇప్పటికే హరితహారం కార్యక్రమం చేపట్టి చెట్లు నాటుతున్నాం. ఇలాంటి మంచి కార్యక్రమాలతో గ్రామల్లో అభివృద్ధికి బాటలు పడుతున్నాయని చైర్పర్సన్ తెలిపారు. పల్లె ప్రగతిలో ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. పల్లె ప్రగతి లో ప్రజల భాగస్వామ్యం చేసుకోవాలని, పల్లె ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే దిశగా సర్పంచ్ లు అధికారులు చూడాలన్నారు. అనంతరం గోవిందుపల్లె లోని అంగన్వాడీ కేంద్రాని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు పౌష్టిక ఆహారంను అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, వైస్ చైర్మన్ రాజేశం, సర్పంచ్ లు వసుంధర, రాజయ్య, ఉప సర్పంచ్ శంకర్, మలయ్య, ఎంపిడిఒ నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణ ర్యాలీని అడ్డుకోవడం మూర్ఖత్వం

**21న భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తాం**

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):** రాజ్యాంగ రక్షణకై చేపట్టిన ర్యాలీని అడ్డుకోవడం ప్రభుత్వ మూర్ఖత్వం ప్రజా సంఘాల జే.ఏ.సి. రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్లో పేట భాస్కర్ ప్రకటన విడుదల చేశారు. జిల్లా నుండి వందలాది బండ్లు కరీంనగర్ వెళ్లుతుండగా జేఏసీ



రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ను గృహ నిర్భందం చేసి ఎక్కడికక్కడ పోలీసులు నాయకులను కార్యకర్తలను అడ్డుకోవడం అప్రజా స్వామిక చర్యగా పేట భాస్కర్ ఖండించారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిదర్శనమే ర్యాలీని అడ్డుకోవడమని ఇలాంటి అన్ని అంశాలపై ఈనెల 21న కరీంనగర్లో నిర్వహించే రౌండ్ టేబుల్ సమా వేశంలో భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని పేట భాస్కర్ తెలి పారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల జెఏసి జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శివలింగ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండ వెంకటేష్ గౌడ్ టిపివైఎస్ జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎర్ర రమేష్, గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరపు రాజయ్య, జేఏసీ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు సుతారి రాజేందర్, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులు బండి సుధాకర్ గౌడ్, మండల అధ్యక్షులు పెంచల తిరుపతి పటేల్, మైదాం గంగన్న, కోల గంగాధర్ గౌడ్, బైరి వినోద్, ఎనగంటి దుర్గాప్రసాద్, మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్ గొల్లపెల్లి మండల అధ్యక్షుడు సంకటి చంద్రశేఖర్ యాదవ్, మేడిపెల్లి మండల్ లీగల్ అడ్వైజర్ బొడ్డు నరేష్, కోరుట్ల మండల అధ్యక్షుడు జాగర్ల రాజయ్య, మంద మహేష్ శనిగరపు రాజయ్య, కొడిచెర్ల గంగారం, బడే బాల గంగాధర్, హన్మండ్ల శివకుమార్ తది తరులు పాల్గొన్నారు.

# పాలకుర్తికి ఎక్స్‌ప్రెస్ బస్సులు నడిపించాలి

**జనగామ జూన్ 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపించాలని సిపిఐ (యంయల్) లిబరేషన్ నియోజకవర్గ కార్యదర్శి మాన్యపు బుజేందర్ డిమాండ్ చేశారు.



శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆ పార్టీ సమావేశం మండల కార్యదర్శి జీడి సోమయ్య అధ్యక్షతన జరగగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హనుమ కొండ నుండి వయా పాలకుర్తి మీదుగా సూర్యాపేట జిల్లా కేంద్రం వరకు, జనగాం నుంచి వయా పాలకుర్తి – తొర్రూర్ మీదుగా ఖమ్మం జిల్లా కేంద్రానికి ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపిం చాలని, అందుకు ఆర్టీసీ అధికారులు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ ప్రాంతానికి ఎక్స్ ప్రెస్ బస్సులు లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ప్రజల సౌకర్యార్థం ఎక్స్ ప్రెస్ బస్సులు నడిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఐప్వా జిల్లా కార్యదర్శి అనంతోజు రజిత, సిపిఐ (యంయల్) లిబరేషన్ పట్టణ కార్యదర్శి దుస్సా శివప్రసాద్, నాయకులు డి. సురేష్, జి. కుమారస్వామి, టి. సారయ్య, పరుశరాములు, శోభన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట మండలం బొమ్మకూర్ గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన ఇట్టబోయిన లక్ష్మి – ఐలయ్య కుమార్తె శోభ వివాహానికి పుస్తె, మట్టెలు అందించిన సామాజిక సేవాకర్త, బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి.





జనగామ మున్సిపల్ పట్టణ ప్రగతిలో జీఎమ్మార్ కాలనీలో రోడ్డు, బావి పరిసరాలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్స్ జీవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, కౌన్సిలర్ డాక్టర్ సుధ సుగుణాకర్ రాజు, వార్డు అధ్యక్ష కార్యదర్శులు అంబటి రాజయ్య, బుచ్చయ్య, అంజాజి, మోహన్, శ్రీనివాస్ రెడ్డి



తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామంలో రైతులకు అవగాహన లేక వరి కొయ్యలను కాల్చి వేస్తుండగా మంటలు చెలరేగి, ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం భాగంగా నాటిన చెట్లు, మొక్కలు కాలిపోయాయి



కరీంనగర్ పట్టణం 40వ డివిజన్ బ్యాంక్ కాలనీలో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, డివిజన్ కార్పొరేటర్ కోటగిరి భూమ గౌడ్

## సీనియర్ సిటిజెన్స్ జాయింట్ సెక్రెటరీగా శ్యామ్ సుందర్

**జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల పట్టణ సంయుక్త కార్యదర్శిగా తునికి



శ్యాం సుందర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం బ్రాహ్మణ వాడలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అలిశెట్టి ఈశ్వరయ్య ప్రతిపాదన మేరకు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మానాల కిషన్, జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, రమణ, విద్యాసాగర్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం (ఐ.డి.ఓ.సి.) లోని విద్యాశాఖ కార్యాలయంలో శనివారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష టటెట్ఊ నిర్వహణ కొరకు మెటీరియల్ ను పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**రఘునాథపల్లి జూన్ 11 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలంలోని మేకలగట్టు గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ , బిజెపి



మండల ప్రెసిడెంట్ వల్లాల వెంకట్, జనగామ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆరోగ్యం, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, ఘనపూర్ మండల ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ బుర్ల అనిల్ కుమార్, జనగామ జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఉడుత రంజిత్ కుమార్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్, బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు శ్రవణ్ కుమార్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లను నియంత్రించే చర్యలేవీ?

కరోనాతో మూతపడ్డ స్కూళ్లు ఎప్పటికో ఒకప్పటికి తెరవక తప్పదు. ఇది ప్రైవేట్ స్కూళ్ల యాజామాన్యా లకే బాగా తెలుసు. ఎక్కడ డబ్బులు ఎలా రాబట్టాలో వారికి తెలిసినంతగా మరెవరికీ తెలియదు. ప్రభు త్వాలు కూడా ఇంతవరకు వారిని ఏమీ అనడం లేదు. ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేదు. కరోనాతో స్కూళ్లు నడవకున్నా..ఆన్‌లైన్ పేరుతో లక్షల్లో ఫీజులు వసూళ్లు చేసిన ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. ఈ నెల 13 నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లు జూన్ 1ననే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటే విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. ఎందకంటే వారిచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక వారిపై ఈగ వాలదు. నిజానికి వారు మన చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏలా తన్నుకుని వస్తున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇంగ్లీష్ మాధ్యమం పేరుతో హడావిడి చేస్తున్నా...బోధనోపాధ్యాయుల నియామకం జరగడం లేదు. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యా యులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ది లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషు లో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అని వేస్తున్న ప్రశ్నలకు సమాధానం రావడం లేదు. అయితే అందుకు అనుగుణంగా బోధనా సిబ్బందిని, మౌళిక వసతులను కల్పి స్తే ఎవరూ కాదనరు. అలాగని తెలుగును నిర్లక్ష్యం చేయరాదు.

ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పదేపదే ఇదే విషయాన్ని చెబుతున్నారు.మాతృ భాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని ఆయన అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి,




చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభా గల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృ భాషలోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తు న్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తున్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యో గాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చుకోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడుతుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ముందు ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా..వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాకలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ప్రభుత్వాలు ప్రజల పక్షాన ఆలోచించేలా తప్ప యాజమాన్యాల పక్షాన కాదని గుర్తించాలి. ఈ విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి. ప్రజలు ప్రైవేట్‌కు పోతారా..ప్రభుత్వ స్కూళ్లకు పోతారా అన్నది స్వేచ్ఛ ఉండాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# కొత్త తీర్పు

అవంతి రాజ్యాన్ని పాలించే వీరసేనుడు సభ తీరిఉండగా సభలో ప్రవేసించినవ్యక్తి' ప్రభువులకు జయమగుగాక ! నాపేరు రమణయ్య. నేను మాపొరుగు నివాసి అయిన శివన్న ఇల్లు అతను చెప్పినవెలకు ఇష్టపడి కొనుగోలు చేసి న్యాయాధికారి సమక్షంలో చట్టప్రకారం పత్రాలు రాసుకున్నాము.కాని శివన్నకుమారుడు రామయ్య ఆఇంటిని నాకు స్వాధీనపరచడానికి అంగీకరించడంలేదు.కనుక ప్రభువులె నాకు న్యాయంచేయాలి 'అన్నాడు. వెంటనే శివన్నను అతని కుమారుడు రామయ్యను సభకు పిలిపించారు. శివన్నా నీఇల్లు ఇష్టపూర్వకంగా రమణయ్యకు అమ్మినమాట యదార్థమా ?'అన్నాడు వీరసేన మహరాజు. ' చిత్తం ప్రభు పూర్తి సమ్మతంతోనే అమ్మాను 'అన్నాడు శివన్న. 'మహారాజా నాతండ్రి నన్ను సంప్రదించకుండా మాఇల్లు రమణయ్యగారికి అమ్మాడు నాసమ్మతం లేకుంటే అది ఎలా చెల్లుబాటు అవుతుంది 'అన్నాడు రామయ్య. 'ప్రభూ అదినేను కష్టపడి సంపాదించిన ధనంతో కట్టిన ఇల్లు,అదినాకు నాపూర్వీకులద్వారా సంక్రమించినదికాదు. పైగా కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్ననన్ను ఇంటికి దూరంగా ఉన్న వేపచెట్టుకింద మంచవేసి ఉంచాడు నాకుమారుడు,ఆహారంకూడా పెట్టకుండా ఇబ్బందిపెట్టాడు. నాబాధలు గమనించిన పరంధామయ్య అనే నామిత్రుడు తను నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమంలో నాకు స్థానం కలిగించాడు. పరంధామయ్యకూడా ధనవంతుడుకాదు. కాని సమాజసేవకుడిగా తనవంతుగా వృద్ధుల ఆశ్రమం నడుపుతున్నాడు. నాలాంటి పదుగురుకి సహయంచేస్తున్న పరంధామయ్యకు నావంతు సహయంగి నాఇల్లు అమ్మిన ధనం ఇచ్చాను. నాకుమారుడు నన్నుబాగాచూసుకుని ఉంటే ఇల్లు అమ్మవలసిన అవసరం వచ్చేదేకాదు. ఈసమస్య నాకుమారుడి వలన ఏర్పడింది 'అన్నాడు శివన్న. ' రామయ్య నీకు వారం రోజులు సమయం ఇస్తున్నాను నువ్వు ఉండేఇల్లు రమణయ్యగారికి స్వాధీనపరచాలి. నీకు జన్మనిచ్చి ఎంతో ప్రేమతోపెంచి, చదివించి,వివాహంచేసిన నీతండ్రి వృధ్ధుడు,అనారోగ్యంఉన్నప్పుడు భారమయ్యాడా? నీతండ్రి సంపాదనలో భాగంకావాలి అని కోరుకున్నప్పుడు అతని పట్ల నీబాధ్యత విస్మరిస్తేఎలా? పాతిక ఏళ్ళు నిన్ను పోషించిన నీతండ్రిని నువ్వు మరో పాతికఏళ్ళు పోషించడం న్యాయమేకదా ! నిన్నునువ్వు పోషించుకోలేక నిన్నటివరకు నువ్వు నీ తండ్రిపై ఆధారపడి జీవించడం హేయమైనచర్య. నీలాంటి సోమరులు సమాజానికి ఏంవినియోగపడతారు? మన రాజ్యంలో నేటినుండి తమ కుటుంబ సభ్యులను ఆదరణగాచూడకున్నా,వారినుండి మాకు ఎటువంటి ఫిర్యాదులువచ్చినా,వారిని



ఇంటినుండి గెంటేవారి ఆస్తులు అంటే ఇల్లు,పొలం,ధనం, బంగారం వంటి విలువైన వస్తువులన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అన్నివృధ్ధుల,నిరాదరుల ఆశ్రమ నిర్వాహణ భారం ప్రభుత్వమే స్వీకరిస్తుంది,దీనికోసం వృధ్ధులసమస్యలు పరిష్కరించడానికి తక్షణం ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రతినగరంలో రక్షకభటుల నిలయంలో ఏర్పాటు చేస్తున్నాం 'అన్నడు వీరసేన మహరాజు. రాజుగారి తీర్పువిన్న సభలోని వారంతా జయధ్వానాలుచేసారు.

డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.

# మళ్లీ ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

## ఆందోళనలో తల్లిదండ్రులు

నిజామాబాద్,జూన్11): జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు, వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి.ఈ నెల 13 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభంకానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. కరోనాతో రెండేళ్లుగా ఇంటికే పరిమితమైన పిల్లలలను స్కూళ్లకు పంపేందుకు తల్లిదండ్రులు సిద్ధం అవుతున్నారు. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకుంటున్నారు. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి



జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణులు ఉపాధి పనుల కు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి జలగం అవిశ్రాంత కృషి

## జూన్ 12.... జలగం వెంగళరావు వర్ధంతి

జలగం వెంగళరావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు 6 వ ముఖ్యమంత్రి, నక్సలైట్లను ఉక్కుపాదంతో అణచి వేసిన ముఖ్యమంత్రిగా ఆయన దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిపదవులు నిర్వహించాడు. జలగం వెంగళరావు 1922, మే 4న శ్రీకాకుళం జిల్లా రాజాంలో జన్మించాడు. 20వ ఏట ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం వచ్చి స్థిరపడి, నైజాం వ్యతిరేక పోరాటాన్ని ఆ ప్రాంతం నుంచే ప్రారంభించిన వెంగళరావు.. జెడ్పీ చైర్మన్‌గా, రాష్ట్ర హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా, పీ సీ సీ అధ్యక్షునిగా, కేంద్ర మంత్రిగా విధులు నిర్వర్తించారు. తన 20 వ ఏట నిజాముకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు. తెలంగాణ ప్రాంతంలో అమలవుతున్న కౌలుదారీ చట్టాలను నిరసిస్తూ చేపట్టిన ఈ ప్రచారంలో పాల్గొని రెండు సార్లు జైలుకు వెళ్ళాడు. 1952 లో శాసనసభకు స్వతంత్రుడిగా పోటీ చేసి ఓడిపోయాడు. 1952 నుండి 1962 వరకు ఆయన కాంగ్రెసు పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఉన్నాడు.1962లో కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం నుండి గెలిచి, 1978 వరకు మరో మూడు సార్లు సత్తుపల్లి నియోజకవర్గానికి శాసనసభలో ప్రాతినిధ్యం వహించాడు. 1967లో పంచాయితీరాజ్ ఛాంబరు చైర్మనుగా ఎన్నికయ్యాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో 1969 నుండి 1971 వరకు హోంమంత్రిగా, పి.వి.నరసింహారావు మంత్రివర్గంలో 1972–73 లో పరిశ్రమల మంత్రిగా పనిచేసాడు. జై ఆంధ్ర ఉద్యమ ఫలితంగా రాష్ట్రంలో విధించిన రాష్ట్రపతి పాలన ఎత్తివేసిన తరువాత వెంగళరావు ముఖ్యమంత్రి పదవికి ఎంపికయ్యాడు.10 డిసెంబర్ 1973 నుండి 6 మార్చి 1978 వరకు ఆంధ్రప్రదేశ్ 5వ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని



తెలంగాణ ప్రాంతంలో కాకతీయ విశ్వవిద్యాలయం, కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, రాయలసీమ ప్రాంతంలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనే మూడు విశ్వవిద్యాలయాలు ప్రారంభించ బడ్డాయి. 1975లో హైదరాబాద్ నగరంలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభించాడు. ఆయన పాలనా కాలంలోనే ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ (అత్యయిక పరిస్థితి) ని విధించింది. ముఖ్యమంత్రిగా వెంగళరావు మంచి పరిపాలకుడిగా పేరుతెచ్చు కున్నాడు. నక్సలైటు ఉద్యమాన్ని కఠినంగా అణచి వేసాడు. ఎన్‌కౌంటర్ల వ్యాప్తికి కారకుడిగా విమర్శలు తెచ్చుకున్నాడు. తెలుగు సినిమా పరిశ్రమ హైదరాబాదులో నిలదొక్కుకొనేందుకు చేయూత నిచ్చాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించాడు. అప్పటికి కొన్ని సంవత్సరాల ముందే ముగిసిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమం, జై ఆంధ్ర ఉద్యమాల నేపథ్యంలో ఈ సభలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 1975 సంవత్సరాన్ని తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా ప్రకటించి పలు కార్యకలాపాలు చేపట్టారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువను ఏన్నొ వ్యయప్రయాసలకు ఓర్చి అభివృద్ధికి కృషి చేశాడు. కాంగ్రెసు పార్టీ చీలిపోయి కాంగ్రెసు (ఐ) ఏర్పడినపుడు, వెంగళరావు కొన్నాళ్ళు పార్టీకి దూరమయి,. మళ్ళీ 1984 లో కాంగ్రెసుకు తిరిగి వచ్చి, 1984, 1991 మధ్య ఖమ్మం నియోజకవర్గం నుండి లోక్‌సభకు రెండుసార్లు ప్రాతినిధ్యం వహించాడు. 1986 నుండి 1989 వరకు కేంద్ర పరిశ్రమల మంత్రిగా పనిచేసాడు. మంజీరాపై సింగూరు ప్రాజెక్ట్, పోచంపాడు ప్రాజెక్టు, కరీంనగర్ దిగువ మానేరు బ్యాలెన్స్ రిజర్వాయర్, శ్రీశైలం హైడల్ పాజెక్ట్ , రామగుండం సూపర్ థర్మల్ స్టేషన్, పాల్వంచ విజయవాడ దిగువ సిలేరులలో విధ్యుత్ కేంద్రాలు, ప్రతీ గ్రామంలో ప్రాథమిక పాటశాలలు, ఎన్నో కళాశాలలు నెలకొల్పడం లాంటి ఎన్నో చిర కాలం గుర్తుంది పోయే కార్యక్రమాలు చేశాడు. 1999 జూన్ 12 న హైదరాబాదులో వెంగళరావు మరణించాడు. ఆయన ఇద్దరు కుమారులు... జలగం ప్రసాదరావు, జలగం వెంకటరావు రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఎకు పూర్తి బలం

## విపక్షాల్లో కానరాని ఉమ్మడి అభ్యర్థి, సోనియా మంతనాల్లో కానరాని స్పష్టత

న్యూఢిల్లీ,జూన్11: రాష్ట్రపతి ఎన్నికలకు నగరారా మోగినా విపక్షాల్లో ఎలాంటి కదలిక కానరావడం లేదు. కెసిఆర్ కాళ్లకు బలపం కట్టుకుని తిరిగినా ఏ ఒక్కరూ ఆయనతో చర్చించినట్లుగా కనిపించండ లేదు. గుణాత్మక రాజకీయాల పేరుతో రాష్ట్రాలు తిరిగినా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని తాజా పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు. కేంద్ర రాజకీయాలకు కేంద్రబిందువు కావాలన్న కెసిరా÷– ఉత్సుకతను ఎవరు కూడా ఆదరించడం లేదు. సీఎం కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో అంత ప్రాధాన్య మేమీ ఉండబోవడం లేదన్న విషయం రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా మెల్లగా స్పష్టం అవుతోంది. వాస్తవానికి కేసీఆర్ ఇటీవల ఢిల్లీతో పాటు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి బీజేపీ వ్యతిరేక పార్టీల నేతలతో చర్చలు జరిపారు. జార్ఖండ్ ,ఒడిషా, బెంగాల్, కర్నాటక, ఢిల్లీ నేతలతో చర్చించినా ఏ ఒక్కరూ ముందుకు వచ్చి కెసిఆర్‌ను కలుపుకుని పోతామన్న సంకేతాలు ఇవ్వడం లేదు. ఆయన ప్రమేయం లేకుండానే రాష్ట్రపతి అభ్యర్థిపై బీజేపీయేతర పార్టీల నేతలతో స్వయంగా చర్చలు సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కెసిఆర్‌ను పూర్తిగా పక్కన పెట్టిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన పాత్రపై ఢిల్లీ స్థాయిలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ఉమ్మడి అభ్యర్థి కోసం సోనియా చర్చలు చేస్తున్నా అందులో కూడా విపక్షాలను కలుపుకుని పోయే అవకాశం కానరావడం లేదు.రాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి అభ్యర్థి ఎంపికపై ఇతర పార్టీలతో ఆమెనే ప్రధాన సంధానకర్తగా వ్యవహరిస్తున్నారు. సోనియా సూచనలతో పార్టీ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే.. ఎన్సీపీ



అధినేత శరద్ పవార్‌తో చర్చలు జరిపారు. సోనియా స్వయంగా పవార్, బెంగాల్, మహారాష్ట్ర సీఎంలు మమతా, ఉద్ధవ్ థాక్రేలతో మాట్లాడారు. త్వరలో వామపక్ష నాయకులతో పాటు ఉద్ధవ్, డీఎంకే, తృణమూల్ నేతలను కలుస్తానని ఖర్గే తెలిపారు. బలమైన రాజకీయ నాయకుడిని రంగంలోకి దించితే ప్రతిపక్షాలు ఏకమయ్యే అవకాశాలుం టాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈసారి కాంగ్రెస్ సూచించిన వ్యక్తి కాకుండా ఇతర ప్రతిపక్షాలు సూచించిన వ్యక్తికే ప్రాధాన్యం ఇవ్వాలని సోనియా భావిస్తున్నారు. పవార్, దేవెగౌడ ప్రస్తుతం ప్రతిపక్షాల్లో అత్యంత సీనియర్లు. పవార్ బలమైన నేత కనుక బీజేపీయేతర పార్టీలన్నీ మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. కాగా, రాష్ట్రపతి అభ్యర్థి విషయంలో చొరవ తీసుకోవాలని కేసీఆర్‌ను ఎవరూ కోరలేదని ప్రస్తుత పరిణామాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. కేసీఆర్ ఇటీవల రెండుసార్లు ఢిల్లీ వెళ్లారు. కర్ణాటకలో జనతాదళ్–ఎస్ నేత, మాజీ ప్రధాని దేవెగౌడను కలుసుకున్నారు. ఈ పర్యటనలతో పెద్దగా ఫలితం కనిపించలేదని కూడా తెలుస్తోంది. దేవెగౌడ సహా పలువురు నేతలతో చర్చించే బాధ్యతను సోనియా... దేవెగౌడకు సన్నిహితుడైన ఖర్గేకు అప్పగించారు. మెజారిటీ బీజేపీయేతర పార్టీలు అవగాహనకు వచ్చిన తర్వాత మిగతా ప్రతిపక్షాలు వైఖరిని నిర్ణయించుకోక తప్పదని, బీజేపీ అభ్యర్థికి ప్రత్యామ్నాయ అభ్యర్థిని నిర్ణయించేందుకు ప్రధాన సంధానకర్తగా కాంగ్రెస్సే వ్యవహరిస్తుందని ఓ నేత చెప్పారు. అభ్యర్థి గెలుపునకు కావల్సిన ఓట్లలో దాదాపు సగం ఇప్పటికే ఎన్డీయే ఖాతాలో ఉన్నాయి. ఏపీలో వైసీపీ, ఒడిసాలో బీజేడీ, ఇతర చిన్న పార్టీల మద్దతుతో తమ అభ్యర్థి సులభంగా విజయం సాధిస్తారని బీజేపీ భావిస్తోంది. దక్షిణాది అభ్యర్థిని ఎంపిక చేయాలని భావిస్తే వెంకయ్య లేదా తమిళిసైకి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. దీనివల్ల.. దక్షిణాది పార్టీల మద్దతు లభించే అవకాశముంది. ద్రౌపది ముర్ము, అనుసూయలలో ఒకరిని ఎన్నుకుంటే తొలి గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత మోదీకి దక్కుతుంది. బిజూ జనతాదళ్, జేఎంఎం మద్దతు కూడా లభిస్తుంది.

# ఏది మతతత్వం ఏది సెక్యులరిజం?
## ఏది తత్వం ఏది వ్యర్థం ??

ప్రతీ జీవి తనకు జన్మతః వచ్చిన, నమ్మిన విశ్వాసాలు పెంపొందించుకోవడం బలపరుచుకోవడం కనీస ధర్మంతో కూడిన తత్వ వ్యవహారం. ఇది సహజము మరియు ఉత్కృష్టం. ప్రతీ మానవుడికి విశ్వాసం, విలువలు మల్లె మాలలో దారం, పువ్వుల మాదిరి కనిపించని విడదీయరాని సున్నితమైన విషయాలు. మానవుడు తోటి మానవుల విశ్వాసం, విలువలను గౌరవించుకుంటూ పరస్పరం అర్థవంతమైన జీవితం గడపడం పరిపాటి. మన దేశంలో రంగు, బాషా, ఆహారపు అలవాట్లు, లింగం, ప్రాంతం, కులం, మతం ఇత్యాది వాటిలో వేరు వేరు గా బిన్న అభిప్రాయాలు ఉంటాయి. కానీ ఈ బిన్నాభిప్రాయాలు జీవితాలు బిన్నమయ్యేలా ఉండరాదు. అనేకత ఉన్నప్పటికినీ ఏకతగా ఉంటూ ఉండడం మన దేశ గొప్పతనం దానికి మన పూర్వీకులు సంస్మరనీయులు. చరిత్ర పరికించి చూసినట్లయితే మతం, కులం ఎన్నడూ మంచి నిర్మాణాత్మక జీవన నిర్దేశాలు చేసినవే. ఈ మత, కుల మరియు ప్రాంత ప్రాతిపదికలు రాజకీయాలలో ఎప్పటినుంచో వెళ్లోనుకుంది. రాజకీయాలు నేర్పుతో వ్యవహార దక్షతతో కూడిన గొప్ప అవకాశం అందునా అందిన ప్రతీ అవకాశం అందిపుచ్చుకొని గొప్ప సమాజ నిర్మాణం కర్తవ్యం కానీ అవకాశాలు వాడకంలో కొంత నిబద్దత, విలువలు పాటించడం ప్రాథమికంగా ఉండాల్సిన సహాయకాలు. ఈ మధ్య కొంత కాలముగా మన దేశ, రాష్ట్ర రాజకీయాలు విచిత్రంగా కొద్ది మంది ద్వారా మతం మాత్రమే అనే రంగు పూసుకుని పిచ్చి చేష్టలకు తెగబడుతున్నది. మతం విషయంగానే మైనారిటీ, మెజారిటీ అంటూ వర్గ పోరు లక్ష్మణ రేఖ దాటుతుంది. కలిసొస్తే సరే లేదా కథం అనే పందాన వ్యతిరేక రంగు బలవంతంగా పోస్తున్నారు. సమాజ దిశా నిర్దేశం చేసే నాయకులు తాత్విక దృక్పథం వదిలి వ్యర్థంగా రెచ్చగొల్పే విషయాలపై చింతన ప్రజా ప్రయోజన రహితం. నేటి సోషల్ మీడియా మూలంగా భావ ప్రకటన స్వేచ్ఛ కొత్త కొత్త పుంతలు తొక్కుతూ పరిణితి చెంది విశృంఖలంగ తెగబడుతుంది. రాజకీయ అధికారం ద్వారా మౌలిక సదుపాయాల కల్పన తద్వారా అభివృద్ధి, సమాజ జీవన శైలి మార్పు వలన ప్రపంచ దేశాలతో మెరుగైన పోటీ లో శక్తివంతంగా నిలవడం జరగాలి. అది వదిలి కుంచిత ఆలోచల ద్వారా ఎదగము ఎదగనివ్వము, మేము అనుకునేది ఎదుగుదల అనే లోకోక్తి కి పట్టం కట్టి అవగాహన పెంపు జరగకుండా అనవసర ఈర్ష్య, అసూయ ద్వేషాలను పెంచుతూ కడుపు చించుకుంటే కాలుపై పడే చందం లా ఉండరాదు.

ఈ రాక్షస క్రీడ లో బలి పశువు అమాయకపు ప్రజలే.

ప్రతీ వ్యక్తి వారి వారి మత విశ్వాసాలకు సంబంధించి దేవుడి ఆచరణలు ఆరాధనలు చేసుకోవడం తన ప్రశాంత జీవనంలో తప్పనిసరి అయిన భాగం. ఇది ప్రాథమిక హక్కు కూడా. కానీ ఈ హక్కు ప్రతీ ఒక్కరి సొత్తుగా గౌరవించకుండా హక్కులను పనికట్టుకుని కాలరాసేలా చేసే ప్రతీ చర్య, మాట ఒక యుద్దానికి కారణ హేతువు. మేమంటే మేము, మా మతం అంటే మా దేవుడు అనే విపరీత ధోరణులు సమాజ నిర్మాణ ప్రతిబంధకాలుగా ఉంటున్నాయి. మతం ముసుగులో ఎవరూ ఏది చేసినా అది పూర్తిగా తప్పే దానిని తీవ్రవాద చర్యగా పరిగణించ వలసినదే.. ఏదీ ఏమైనప్పటికీ బల పరీక్షలలో ఇరువురు ప్రత్యర్థులు వారి వారి బలాబలాలు ఒడ్డే క్రమములో విలువలు దిగజార్చుకుంటూ పోతే చివరకు దిశా నిర్దేశం లేకుండా విగత జీవులుగా మిగిలేది అమాయకపు ప్రజలే. అందరూ సమానులే అలాగే గొప్పవారే కానీ అనవసర లౌకిక వ్యవహారాల పట్ల ప్రత్యేక చింతన చింతకు కారణభూతం. కానీ అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లుగా విశ్వాసాలపై పిచ్చి ప్రేమ పిచ్చోడిగా మార్చి పిచ్చి చేష్టలకు ఊతం ఇస్తుంది. ఏదీ ఏమైనప్పటికి పాలకులు పాలించేది ప్రజలనే. పాలకులు అంటే ప్రజలే. ప్రజలు ప్రజలుగా సంస్కరించుకోవడమే నిజమైన ప్రజా విజయం. మనలో వ్యర్థం తో నిండుకొని నిద్రాణంగా ఉన్న దైవత్వం తాలూకా తత్వాలను మేల్కొలిపి నడిచే దేవుళ్ళుగా మారుదాం.

సిరిసిల్ల రాజా విక్రాంత్ శర్మ, ,
సికింద్రాబాద్





# పల్లెలకు వలసలు మొదలయ్యాయ్

**బాన్సువాడ పల్లె ప్రగతిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్**

కామారెడ్డి,జూన్11 ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా తయారయ్యాయని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

ఒకప్పుడు నగరాలు, పట్టణాలకు వలసలు ఉండేవని, ఇప్పుడు అవి తగ్గి ప్లలెలకు వలస మొదలైందన్నారు. ఐదో విడత పల్లె ప్రగతిలో భాగంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఈ కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని సదుపాయాలు సమకూరుతున్నాయని, సర్వాంగ సుందరంగా తయారయ్యాయని చెప్పారు. గ్రామంలో పచ్చదనం పెంచేందుకు నర్సరీలు, డంపింగ్ యార్డులు, చెత్తను వేరు చేసే పద్ధతి, అంతిమ సంస్కారాలకు వైకుంఠ ధామాల వంటివి పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామాల్లో రైతు వేదికలు, కల్లాలు, రైతులకు ఎదురు పెట్టుబడి, రైతు బీమా, పెన్షన్లు, ప్లలె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, ఇలా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసిన సందర్భంగా గతంలో ఎప్పుడూ లేదని, సీఎం కేసీఆర్ వల్లే ఇది సాధ్యమైందని మంత్రి చెప్పారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నయా పైసా బాకీలేకుండా ఇచ్చేసిందని చెప్పారు. కేంద్రం నుంచి రూ.1450 కోట్ల నిధులు రావాల్సి ఉందని వెల్లడించారు. పల్లె ప్రగతి సాధించిన ఫలితాలు ఇక్కడి గల్లీల నుంచి ఢిల్లీకి చేరాయన్నారు. ఈ ప్రగతి ఇలాగే కొనసాగాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని, దానికి తగినట్లుగా అవసరమైన నిధులు ఇస్తున్నారని చెప్పారు.

**పల్లెలు బాగుంటేనే దేశం బాగుంటుంది-ఎమ్మెల్సీ కవిత**

కరోనా కారణంగా కొన్ని పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పెన్షన్, రైతు భీమా, రైతు బంధు, లాంటివి ఎక్కడా ఆగలేదు చెప్పారు. ప్లలెలు బాగుంటేనే దేశం బాగుంటుందని అనేక మంది మాటలు చెప్పారు తప్ప, ప్లలెల కోసం ఎవరూ ప్రణాళిక వేసుకొని పనిచేయలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని ఏండ్లకు, మన తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మాత్రమే, ప్లలె బాగుపడాలె, ఆరోగ్యంగా ఉండాలని , ప్లలెలు పరిశుభ్రంగా ఉండాలని సీఎం కేసీఆర్ పల్లె ప్రగతిని ప్రారంభించినట్లు చెప్పారు. ఒక ఇళ్లు ఎలా పరిశుభ్రంగా ఉంటుందో, పల్లె కూడా పరిశుభ్రంగా ఉండాలని సీఎం కేసీఆర్ భావించారన్నారు. రాష్ట్రం నుండే పాలన జరగడం కాదని, అధికార వికేంద్రీకరణ ద్వారానే పల్లెల్లో ఉండే సర్పంచ్ లు, ఎంపీటీసీలు , స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల్లో మా ఊరికి ఏం కావాలో మేమే తేల్చుకుంటాం అనే అధికారాన్ని ఇచ్చి, అధికారంతో పాటు నెలనెలా ఠంచనుగా డబ్బులు కూడా ఇచ్చి పల్లెలను బాగు చేసే కార్యక్రమం దేశం మొత్తంలో కేవలం తెలంగాణలో జరుగుతుందన్నారు. కరోనాతో మూడేండ్లు ఇబ్బంది పడ్డా, ఒక్క పూట కూడా మిషన్ భగీరథ నీళ్లు ఆగలేదని వివరించారు. ఒక్కపూట కూడా కరెంటు పోలేదని, రైతు బంధు, పెన్షన్ ఆగలేదన్నారు. ఇది కేవలం మన నాయకుడి పట్టుదలతోనే సాధ్యమైంది.వచ్చే నెల నుండి 57 ఏండ్లకే పెన్షన్ ను కూడా ప్రారంభించుకుందామన్నారు.



# క్రమంగా పెరుగుతున్న కరోనా కేసులు
## దేశవ్యాప్తంగా 8329 కొత్త కేసులు నమోదు

న్యూఢిల్లీ,జూన్11(): దేశంలో కోవిడ్ కేసులు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో యాక్టీవ్ కేసులు 40 వేలు దాటాయి. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8329 కొత్త కేసులు నమోదు అవగా... 10 మరణాలు సంభవించాయి. మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో 40,370 యక్టీవ్ కేసులు ఉన్నాయి. దేశంలో యాక్టివ్ కేసులు 0.09 శాతంగా ఉంది. దేశంలో ఇప్పటి వరకు 4,32,13,435 కేసులు అవగా... 5,24,757 మంది మృత్యువాతపడ్డారు. దేశంలో కరోనా రికవరీ రేటు 98.69 శాతంగా ఉంది. నిన్న కరోనా నుంచి 4216 మంది కోలుకున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 4,26,48,308 మంది కరోనా నుంచి కోలుకున్నారు. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 8,329 మంది వైరస్ బారిన పడ్డారు. 10 మంది మహమ్మారి వల్ల ప్రాణాలు విడిచారు. శుక్రవారం 4,216 మంది కోలుకున్నారు. దీంతో మొత్తం కోలుకున్నవారి సంఖ్య 98.69 శాతానికి చేరింది. మృతుల సంఖ్య 1.21 శాతంగా ఉంది. మొత్తం కేసుల్లో యాక్టివ్? కేసుల సంఖ్య 0.09 శాతం వద్ద ఉంది. డైలీ పాజిటివిటీ రేటు 2.41 శాతం ఉండగా.. వీక్లీ పాజిటివిటీ రేటు 1.75 శాతంగా ఉంది. సుమారు 103 రోజుల తర్వాత దేశంలో 8వేలకు పైగా కొత్త కేసులు నమోదయ్యా యని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది.

# నెరేళ్లలో పల్లెప్రగతి- మొక్కలు నాటిన దావ వసంత

ధర్మపురి జూన్ 11 (ప్రజా మంటలు) :ఐదవ విడత పల్లె ప్రగతి అభివృద్ధి పనులలో భాగంగా ధర్మపురి మండలంలోని నేరేళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంత మొక్కను నాటారు, అనంతరం నేరేళ్ల,గోవిందుపల్లె గ్రామాలలో జరుగుతున్న ఇంకుడు



గుంతల నిర్మాణం,శానిటేషన్, పల్లె ప్రకృతి వనం, నేరేళ్ల క్రీడా ప్రాంగణము అభివృద్ధి పనులను పర్యవేక్షించి వారికి తగు సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమములో ఎంపిపి ఎడ్ల చిట్టి బాబు ,జడ్పిటిసి బత్తిని అరుణ, జిల్లా మార్కెటింగ్ సంస్థ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,డిఎల్పిఓ కనక దుర్గ , ఎంపిడివో ప్రవీణ్ కుమార్ గారు,సుజన్, ఇరుగ్రామాల సర్పంచ్ లు, స్పెషల్ ఆఫీసర్ లు, పంచాయితి కార్యదర్శులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో హైకోర్టు జస్టిస్

ధర్మపురి జూన్ 11 (ప్రజా మంటలు) : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ పి. శ్రీసుధ విచ్చసినారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో, మేళతాళాలతో స్వాగతం పలికి పూజల చేసిన అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామయ్య శేషవస్త్ర ప్రసాదం చిత్రపటం అందజేసినారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల




శ్రీనివాస్ రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామయ్య , అక్కనపల్లి సురేందర్, వేముల నరేష్ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ , ముత్యాల శర్మ , ప్రవీణ్ కుమార్, ముఖ్య అర్చకులు రమణయ్య , అర్చకులు నరసింహ మూర్తి, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్ రాజగోపాల్, జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ , జగిత్యాల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి తౌటం జితేందర్ పాల్గొన్నారు.

## ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో బయోమెట్రిక్

ఖమ్మం,జూన్11 : ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో నూరుశాతం బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణ్‌కుమార్ సూచించారు. విద్యార్థుల నుంచి హాస్టల్స్ సంక్షేమా ధికారులు, ఇతర సిబ్బంది కూడా నిత్యం నమోదు చేయాలని పేర్కొన్నారు. గురువారం ఖమ్మం జిల్లాలోని ఎస్సీ సంక్షేమాధికారులకు డీఆర్‌సీ భవనంలో సెంటర్ బయోమెట్రిక్ హాజరుపై సాంకేతిక శిక్షణ ఇచ్చారు. ఏ నెల బిల్స్ ఆదే నెలలో బిల్లులు పంపాలని ఆదేశించారు. ఈ విధానంలో విద్యార్థుల సమాచారం, విద్యార్థులకు అందించిన మెటిరియల్‌ను అప్‌లోడ్ చేయాలని సూచించారు. తెలంగాణ సంక్షేమాదికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## 8ఏళ్లలో ఎంతో సాధించాం:ఎమ్మెల్యే

సిరిసిల్ల,జూన్11 : దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణ గత ఎనిమిదేళ్లలోనే సాధించిందని ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. ఇప్పుడు అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. ఎనిమిదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2019 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెన్నమనేని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## గల్ఫ్‌లో అసువులు బాస్తున్న ప్రవాసీలు

**చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి**

జగిత్యాల,జూన్11(: విదేశాలలో అసువులు బాసిన ప్రవాసీ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని గల్ఫ్ వాపసీలు గల్ఫ్ జెఏసి డిమాండ్ చేసింది. గల్ఫ్ దేశాలలో సంవత్సరానికి సుమారు 200 మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు చనిపోతున్నారు. గత ఎనిమిది ఏళ్లలో సుమారు 1,600 మంది తెలంగాణ ప్రవాసీల మృతదేహాలు శవపేటికలలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ ద్వారా వారి స్వగ్రామాలకు చేరుకున్నాయి. కొందరి మృతదేహాలకు గల్ఫ్ దేశాలలోనే అంత్యక్రియలు జరిగాయని జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ దేశాలలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని గల్ఫ్ జెఏసి కన్వీనర్ గుగ్గిల్ల రవిగౌడ్ కోరారు. గల్ఫ్ ప్రవాసీ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బ్జడెట్ లో ప్రతి సంవత్సరం రూ. 500 కోట్లు కేటాయించాలి. గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల కోరారు.

## రైతులను ఏనాడూ పట్టించుకోని సీఎం కేసీఆర్

కరీంనగర్,జూన్11 : రాష్ట్రంలోని రైతులను ఏనాడూ పట్టించుకోని సీఎం కేసీఆర్ పంజాబ్ రైతు లకు చెక్కులిచ్చారని, అవిప్పుడు చెల్లుబాటు అవుతాయా? అని అక్కడి రైతులు సందేహం వెలి బుచ్చుతున్నా రని బీజేపీ జిల్లా నాయకులు అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర గడ్డు పరిస్థితు లు ఎదుర్కొంటోందని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం నెలకొందని, ఉద్యోగులకు జీతాలు, పింఛన్లకు సైతం డబ్బులు లేవని ఎద్దేవా చేశారు. అభివృద్ధి కోసం అంతా కలిసికట్టుగా సాగుదామని టీఆర్‌ఎస్‌కు హితవు పలికారు. కేంద్రం పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గించిన నేపథ్యంలో రాష్ట్రం కూడా తగ్గించాలని డిమాండ్ చేశారు.

## బాలికపై అత్యాచారయత్నం: బాలుడికి దేహశుద్ధి

నాగర్‌కర్నూల్,జూన్11: జిల్లా ఆస్పత్రి ఆవరణలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం కలకలం రేపుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తల్లికి తోడుగా వచ్చిన 11 ఏళ్ల బాలికపై 17ఏళ్ల బాలుడు అత్యాచారానికి యత్నించా డు. ఆసుపత్రి పై అంతస్తు నిర్మాణ పనులు చేస్తున్న బాలుడు... బాలికకు మాయమాటలు చెప్పి గదిలోకి తీసుకెళ్లి తలుపు పెట్టుకునే ప్రయత్నం చేస్తుండగా ఆసుపత్రి సెక్యూరిటి గార్డు గుర్తించారు.



# గ్రామాలు, పట్టణాల్లో క్రీడా ప్రాంగణాలు
## రాష్ట్ర క్రీడల మంత్రి శ్రీనివాస్ గౌడ్
### 2 బంగారు పతకాలు సాధించిన ధనుష్ శ్రీకాంత్‌కు అభినందన

హైదరాబాద్, జూన్11 : రాష్ట్రంలో ప్లలె ప్రగతి - పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గ్రామాల్లోనూ, పట్టణాల్లో నూ క్రీడా ప్రాంగణాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర క్రీడల మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గ్రామిణి క్రీడాకారుల ప్రోత్సహిస్తూ దేశం గర్వించదగ్గ క్రీడాకారులను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల బ్రెజిల్ లో జరిగిన డెఫ్ ఒలింపిక్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో 2 బంగారు పతకాలను సాధించిన లో తెలంగాణ షూటర్ ధనుష్ శ్రీకాంత్ ను హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ క్రీడలను ప్రోత్సహిస్తున్నారన్నారు. తెలంగాణ క్రీడా శాఖ, గన్ ఫర్ గ్లోరీ అకాడమీ లో శిక్షణ పొందితూ నేడు డెఫ్ ఒలింపిక్స్ లో 2 గోల్డ్ మెడల్స్, 2019 లో దోహా లో జరిగిన ఏషియన్ షూటింగ్ ఛాంపియన్ షిప్ లో 3 గోల్డ్ మెడల్స్ ను ధనుష్ శ్రీకాంత్ సాధించడం తెలంగాణకు గర్వకారణమన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 2 శాతం, ఉన్నత విద్య లో 0.5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతర్జాతీయంగా రాణిస్తున్న క్రీడాకారులకు ఆర్థికంగా ప్రోత్సాహకాలను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు.

# కోల్‌కతా హింస వెనుక రాజకీయ పార్టీల హస్తం
## కఠిన చర్యలు తీసుకుంటాం:మమతా బెనర్జీ

కోల్‌కతా, జూన్11 : భారతీయ జనతా పార్టీ నేతలు చేసిన తప్పులకు ప్రజలు ఇబ్బంది పడాలా.. అని ప్రశ్నించారు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. కోల్



కతాలో జరిగిన హింస వెనుక కొన్ని రాజకీయ పార్టీల ప్రమేయం ఉందని దీదీ పేర్కొన్నారు. హౌరా ఘర్షణలకు దోషులపై కఠిన చర్యలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు. మహ్మద్ ప్రవక్తపై బీజేపీ నేతల విద్వేష వ్యాఖ్యలకు నిరసనగా హౌరాలో శనివారం పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణలు తలెత్తింది. హింసాత్మక నిరసనలతో గత రెండు రోజులుగా హౌరాలో సాధారణ జనజీవనానికి విఘాతం కలిగిందని కొన్ని రాజకీయ పార్టీలు వెనకుండి అల్లర్లను ప్రేరేపిస్తున్నాయని మండిపడ్డారు. అల్లర్లను అణిచివేస్తామని, హింసకు పాల్పడిన దోషులపై కఠిన చర్యలు చేపడతామని సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఇక ఉలుబెరియ సబ్‌డివిజన్‌లో విధించిన 144 సెక్షన్‌ను జూన్ 15 వరకూ పొడిగించారు. శుక్రవారం జరిగిన హింసాకాండకు సంబంధించి హౌరా పోలీసులు ఇప్పటిదాకా 70 మందిని అరెస్ట్ చేశారు. మరోవైపు అల్లర్లను అదుపులోకి తీసుకువచ్చి హింసను అణిచివేసేందుకు కేంద్ర బలగాలను పంపాలని బీజేపీ ఎంపీ, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు సౌమిత్ర ఖాన్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. మహ్మద్ ప్రవక్తపై విద్వేష వ్యాఖ్యలు చేసిన నూపుర్ శర్మను అరెస్ట్ చేయాలని శుక్రవారం ప్రార్ధనల అనంతరం కోల్‌కతాలో వేలాది మంది నిరసన ప్రదర్శనలు చేపట్టిన సంగతి తెలిసిందే.



జనగామ మండలం పెంబర్తి వద్ద టాటా ఏసి, బైక్ ఢీ కొనడంతో... బైక్ పై వెళ్ళున్న జనగామ ఆంధ్రజ్యోతి టౌన్ రిపోర్టర్ పాషా (48) అక్కడికక్కడే మృతి



బెజ్జంకి మండలం బెజ్జంకి క్రాసింగ్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కనగండ్ల సురేష్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన సానుభూతిని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్. పాల్గొన్న స్థానిక టిఆర్ఎస్ నాయకులు, వోరగంటి యువసేన నాయకులు

# 75వ ఆజాద్ అమృత మహోత్సవం

### సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

### అక్కన్నపేట్ ఎస్.ఐ. తాండ్ర వివేక్

**అక్కన్నపేట్ జూన్ 11 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు సైబర్ నేరాలపై మరియు ఆన్లైన్ మోసాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన అక్కన్నపేట్ ఎస్సై తాండ్ర వివేక్. ఎస్.ఐ. మాట్లాడుతూ.... స్మార్ట్ ఫోన్ లో వచ్చే గుర్తు తెలియని లింక్స్ ద్వారా బ్యాంకు ఖాతా నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లు అయితే 24 గంటల లోపు 1930 నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేసినట్లయితే పోయిన డబ్బులు రికవరీ చేయవచ్చు అని తెలియజేశారు. ఆన్లైన్ ద్వారా ఎవరు మోసపోవద్దు కొత్త



వ్యక్తుల మొబైల్ నుండి ఓటిపి వస్తే ఎవరికి చెప్పకూడదు అని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎస్.ఐ. ని సన్మానించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇర్రి లావణ్య రాజిరెడ్డి, ఎంపిటిసి కంది రజిత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి చక్క వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగపెల్లి రఘుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మరియు గ్రామ సిబ్బంది, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులు పంపిణీ

**రాయికల్ జూన్ 11 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో శనివారం గొర్రెలకు మేకలకు నట్టల మందుల వేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, గొర్ల మేకల పెంపకం దార్ల సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి



జిఎంపిఎస్ గంగుల శ్రీనివాస్, పశు వైద్య అధికారులు కలిక్, రాజగంగారాం, గొర్ల కాపరులు రెడ్డి, చిన్న గంగారాం, మల్లయ్య, రాజమల్లు కొమురయ్య, శ్రీధర్, ఎల్లయ్య, రాజన్న తది తరులు పాల్గొన్నారు.

## దళిత బంధు వాహనాలు

# పంపిణీ చేసిన రసమయి

**మానకొండూర్ జూన్ 11 (ప్రజామంటలు):** రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ శనివారం మధ్యాహ్నం



క్యాంపు కార్యాలయంలో దళిత బంధు వాహనాలను పంపిణీ చేశారు. గన్నేరువరం మండలంలోని పీచుపల్లి గ్రామానికి చెందిన బోయిని వజ్రమ్మ, బోయిని జ్యోతి, బోయిని అనిత, బోయిని లక్ష్మీ, బండి శంకర్ అనే లబ్దిదారులకు దళిత బంధు పథకం కింద మంజూరైన 3 ట్రాక్టర్లు, 2 కార్లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ.... దళితుల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తూ వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో కేసీఆర్ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ యూనిట్లను సద్వినియోగం చేసుకుంటూ ముఖ్యమంత్రి కన్న కళలను నిజం చేస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే రసమయి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంత వర ప్రదాయని 'గౌరవెల్లి'

## హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట్ మండలంలో ఉన్న గౌరవెల్లి ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను సందర్శించి గౌరవెల్లి ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కారణంగా ప్రాజెక్టు నిర్మాణం



ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించిన పనులను పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మరియు హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హుస్నాబాద్ ప్రాంతం మెట్ట మరియు వెనకబడిన ప్రాంతం ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 1,06,000 ఎకరాలకు సాగునీరు అందించాలని గత ప్రభుత్వం 1.4 టిఎంసి మాత్రమే అనుమతి ఇవ్వగా మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రీ సర్వే చేసి మిడ్ మానేరు తో జత చేసి 8.23 టిఎంసి నీటి సామర్థ్యానికి అనుమతి ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చీ వేసుకుని ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చారు .ఇచ్చిన హామీ మేరకు అలాగే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఈ మెట్ట ప్రాంతాన్ని గోదావరి జలాలు నింపి రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నాదే సిఎం కేసీఆర్ ధ్యేయం అని తెలిపారు. ఈ ప్రాంతం గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి పూర్తి అవగాహన ఉండి ప్రజల ఆకాంక్ష 50 ఏళ్ల నుండి ఉన్న ఈ ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు సక్సెస్ ఆవ్వాడానికి పూర్తి అయింది అని తెలిపారు. గౌరవెల్లి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు సరఫరా కావడం వల్ల రైతులు అందరూ సుభిక్షంగా, సంతోషంగా, ఆర్థికంగా ఎదుగుతారు అని తెలిపారు. గుడాటిపల్లి ప్రజలందరికీ అన్యాయం జరగకుండా న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గుడాటిపల్లి గ్రామానికి డబ్బులు చెల్లించే వరకు కేవలం కాలువల ద్వారా మాత్రమే నీటి సరఫరా చేస్తామని తెలియజేశారు. పంపులు స్టాట్ అవ్వగానే ప్రజలంతా గోదావరి జలాలు అంటే గంగా జలం అని మా ఊరికి తీసుకెల్లి దేవునికి అభిషేకం చేస్తామని మాట్లాడుతున్నారని తెలియజేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్ని ఇబ్బందులు పెట్టినా వారిని అగౌరవ పర్చలేదు గెజెట్ ప్రకారం డబ్బులు చెల్లించాము. కానీ 80 ఎకరాల భూ సేకరణ మరియు 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ తప్ప ఇంకేమీ లేదు అని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులు వేరే చోట భూమిని కొనుగోలు చేసిన వారికి కరెంటు సరఫరా మరియు బోరు సదుపాయాలు కల్పించి నీటిని సరఫరా చేస్తు వారికి అన్ని సౌకర్యాలు కల్పించి అండగా ఉన్నామని తెలిపారు.

# జనగణనలో బీసీల లెక్క తేల్చాలి

## బిసిల పట్ల పాలక ప్రభుత్వాల వివక్ష తగదు

**హుస్నాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలో బీసీ జనగణన చేపట్టి జనాభాలో ఎవరి శాతం ఎంతో లెక్క తేల్చాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్ లోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి సిద్దిపేటజిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాండురంగ చారి గ్రామ మండల జిల్లా మహాసభలు నిర్వహించి జూలై నెలలో రాష్ట్ర మహాసభలు నిర్వహించాలని ఆయన సూచించారు. బీసీల్లో చైతన్యం తెచ్చేందుకు అన్ని జిల్లాల్లో బీసీ కులాల జన గణన కొరకు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, బీసీ విద్యార్థులు ఎదుర్కొంటున్న, ఫీజు రియంబర్స్మెంట్ అలాగే స్కాలర్షిప్ ల కోసం, బీసీ విద్యార్థులను ఐక్యం చేసి పోరుబాట పట్టాలని ఆయన కోరారు. సమావేశానికి జిల్లా బీసీ సంఘం నాయకులుఎగ్గోజు సుదర్శనాచారి అధ్యక్షత




హాజరై ప్రసంగిస్తూ ఈ దేశంలో ఉన్న మూగజీవాలైన గొర్రెలకు, బర్రె లకు లెక్క ఉంది కానీ జనాభాలో 56 శాతం ఉన్న బీసీల లెక్కలు లేకపోవడం దారుణమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పుడు బిసి కులాల జన గణన చేపట్టాలని, లేకపోతే మరో పదేళ్ల పాటు బీసీ జన గణ నకు అవకాశం లేకుండా పోతుందని, ఏకాభిప్రాయ సేకరణ వంకతో బీసీ జనగణన వాయిదా వేసేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుటిల యత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే జరిపించి, ఇంత వరకు దాని విధివిధానాలు తేల్చక పోవడం దుర్మార్గమన్నారు. గత నాలుగైదు సంవత్సరాల క్రితం ఈ రాష్ట్రంలో బీసీ రుణాల కింద 5 లక్షల 75 వేల మంది దరఖాస్తు చేసుకుంటే, ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి రుణాలు వెంటనే మంజూరు చేయాలని అని కోరారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సగ భాగమైన బీసీలకు బడ్జెట్లో నిధులు అరకొరగా కేటాయించి, అవి కూడా ఖర్చు పెట్టని, ప్రభుత్వాలు ఉన్నా ఒకటే ఊడిన ఒకటే అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% ఇప్పటికైనా బీసీలకు బిసి బంధు ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలిని కోరారు. క్షేత్రస్థాయిలో సభ్యత్వం పూర్తి చేసి వహించగా సిద్దిపేట జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ.... కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో హక్కుల కోసం ఉద్యమించాలని, దీని కోసం నిర్మాణం పటిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని,ఒక బీసీ వ్యక్తి ప్రధానిగా ఉన్నప్పటికీ బీసీలకు ప్రత్యేకంగా ఒరిగింది ఏమీ లేదని వారు విచారణ వ్యక్తం చేశారు. జిల్లాలో బీసీ హక్కుల సాధన సమితి నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బీసీల న్యాయమైన కోరికలు ప్రభుత్వం ఆమోదించాలని, పెండింగ్లో ఉన్న 5 లక్షల 37 వేల బీసీ రుణాల లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

అదేవిధంగా ఈ జిల్లాలోని మండలం సభలో సభ్యత్వం జరిపించి జిల్లా మహాసభ జులై 2న పెద్ద ఎత్తున జరిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్,జాగిరి సత్యనారాయణ, రచయిత, సామాజిక రాజకీయ విశ్లేషకులు వడ్డేపల్లి మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడల వనేశ్, కనుకుంట్ల శంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కోయడ కొమురయ్య, అయిలేని సంజివరెడ్డి, మన్నె కుమార్, పొదల కుమారస్వామి, బెక్కంటి సంపత్, గడిపె సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల జీవితాలలో వెలుగులు నింపడమే

# వరంగల్ రైతు డిక్లరేషన్ ధ్యేయం

### పొన్నం ప్రభాకర్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**అక్కన్నపేట జూన్ 11 (ప్రజా మంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామంలో చేపట్టిన రైతు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి. వారు మాట్లాడుతూ రైతుల జీవితాలలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపిందే వరంగల్ రైతు డిక్లరేషన్ అని కొనియాడారు. ఈ సందర్బంగా రచ్చబండ కార్యక్రమంలో భాగంగా చౌటపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒకేసారి 2లక్షల రుణమాఫీ చేస్తుందని, రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర వరికి 2500 క్వింటలకు, పత్తి 6500 కొట్టుందని, రైతులకు గుదిబండగ మారిన ధరణి పోర్టల్ ను రద్దు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట, హుస్నాబాద్ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అక్కు శ్రీనివాస్, బంక చందు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ,హుస్నాబాద్ సింగిల్విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుగులోతు రాజు నాయక్, వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, కట్కూర్ సింగిల్విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ బండి కుమార్, కిసాన్ సెల్



ప్రెసిడెంట్ పోశెట్టి, శ్రీకాంత్ రెడ్డి, బబ్బురి యాదయ్య, వెన్న రాజు, మ్యాక రమేష్, ఎండీ ఫరిద్, అక్కన్నపేట యూత్ నాయకులు ఈసంపల్లి శ్రీకాంత్, చొక్కం గణేష్, ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రాజు నాయక్, బంధారం శ్రీను, హుస్నాబాద్ కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, భూక్య సరోజన, ఎండీ హసన్, భైరగోని శ్రీనివాస్, ఉల్లెంగుల రాజు, కొలిపాక సంపత్, త్రిమూర్తి, వల్లపు పర్శరాములు, కాశబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల మండలం ఎన్యనాయక్ తండా కూడలిలో ఏర్పాటు చేసిన వీధి దీపాల స్తంభం. వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందికరంగా మారిందని ప్రజల అసంతృప్తి.

# సైబర్ నేరాల పట్ల పోలీసుల అవగాహన కార్యక్రమం

**హుస్నాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సిపి శ్వేత ఆదేశానుసారం ఎస్సై శ్రీధర్ అధ్వర్యంలో యువకులకు సైబర్ నేరాల పట్ల



పోలీసులు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లకు పంపించే ఓటీపీ లకు, మెసేజ్ లకు ఎలాంటి రిప్లై లు ఇవ్వకూడదని, అలాంటి మెసేజ్ లు వచ్చినప్పుడు రిప్లై ఇవ్వకుండా 1930 కు వెంటనే కాల్ చేయాలని సూచించారు. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు ఆర్థిక లావాదేవీల కోసం మొబైల్ ఫోన్లకు ఎలాంటి వ్యక్తిగత ఓటీపీలు మెసేజ్‌లు పంపించవని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లలో ఆన్లైన్ గేముల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి వృధాగా డబ్బులు పోగొట్టుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కానిస్టేబుళ్లు నరేష్, మాడుగుల కృష్ణ, శేఖర్, లింగస్వామి పాల్గొన్నారు.

# నేడు ఉచిత వైద్య శిభిరం

**సికింద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** నేడు ఆదివారం మల్కాజ్ గిరి గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రెసిడెంట్ జి. హనుమంతరావు, సెక్రటరీ కె. నర్సింహరావు, కోశాధికారి ఎం. బాలచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గౌతమ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ ఆవరణలో ఉదయం 9:00 గంటల నుంచి మద్యాహ్నం 2:30 వరకు నిర్వహించే ఫ్రీ హెల్త్ క్యాంపును ప్రజలు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. మెడికల్ క్యాంపులో కంటిపరీక్ష, బీపీ, సుగర్, ఈసీజీ, దంత పరీక్షలను వైద్యులు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

# స్టూడెంట్ బస్ పాస్‌ల ధరల పెంపు నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి: అరుణ్ ద్వజ్ రెడ్డి

**సికింద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** పేద, మధ్య తరగతి విద్యార్థులపై భారం పడేలా గ్రేటర్ హైదరాబాద్లో బస్ పాస్ చార్జీలను తెలంగాణ ఆర్టీసి 3నుండి 4 రెట్లు అధికంగా పెంచడాన్ని తీవ్రంగా ఎన్ఎస్‌యూఐ వ్యతిరేకిస్తుందని మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ ద్వజ్ రెడ్డి అన్నారు. పెంచిన చార్జీలు




వెంటనే విరమించుకోవాలని లేని పక్షంలో ఎన్ఎస్ యూ ఐ ఆందోళనలు పూనుకుంటుంది. గతంలో 195 రూపాయలు ఉన్న నెలవారీ పాస్ ధరను ఏకంగా 450 రూపాయలకు పెంచే నిర్ణయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను దోపిడి చేయడమే జరుగుతుంది. ధరల పెంపు నిర్ణయంతో గ్రేటర్ పరిధిలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులపై భారం పడనుందని, ఈ కారణంగా పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి కూడా ఉందని ఆయన వివరించారు.

# ప్లాస్టిక్ కరగదు, కాలదు, మురగదు అని ప్రజలు గమనించాలి

### ప్లాస్టిక్‌తో నిండి, రోడ్డుపై పారుతున్న డ్రైనేజీలు

### ఇకనైనా ప్రజలు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

జగిత్యాల జూన్ 11 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ 20వ వార్డు మురుగు కాలువ ప్లాస్టిక్ మహమ్మారి వల్ల పూర్తిగా నిండిపోయి రోడ్డుపై మురుగు పారుతున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీలో



పూర్తిగా నిండి పోయిన ప్లాస్టిక్ ను తీయటం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పట్టణ ప్రజల సహకారం తోనే ప్లాస్టిక్ ను అంతం చేయవచ్చని, ప్లాస్టిక్ కరగదు, కాలదు, మురగదు అని ప్రజలు గమనించాలని, నిత్యం టివి, పేపర్ ల్లో చెప్తున్నపటికి ప్రజలు ఉపయోగించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడానికి జరిమానాలు విధించాలని, ప్రజలకు అధికారులు, ప్రజా ప్రతినిదులు అవగాహన కల్పించాలని, వర్షాలు కురవక ముందే డ్రైనేజీ నుండి మురుగు నీరు రోడ్డుపై పారడం చాలా బాధాకరమని, ప్రజలు ఇప్పటికైనా ప్లాస్టిక్ వాడకం తగ్గించాలనీ ప్లాస్టిక్ పర్యావరణంతో పాటు మానవాళికి ముప్పు అని గుర్తించాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ అనుమల్ల కృష్ణహరి, కమిషనర్ స్వరూప రాణి, డిఈ రాజేశ్వర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# దళిత బంధు దేశానికే ఆదర్శం

**ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ జూన్ 11 (ప్రజామంటలు):** అంబేద్కర్ కన్న కలలు దేశంలో ఎక్కడా లేకున్నా తెలంగాణలో నెరవేరుతున్నాయి. దళితులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర బీసీ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో దళిత బంధులో భాగంగా తాహెర్ కొండాపూర్ గ్రామానికి కేటాయించిన యూనిట్లను ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి గంగుల కమలాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పల్లె, పట్టణ ప్రగతి ద్వారా మన పల్లెలను మన భావితరాలకు అందించడానికి తెచ్చింది ఈ కార్యక్రమమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన విద్యుత్ సమస్యలు అన్ని తీర్చేందుకు ఎలక్ట్రిక్ డే అని కార్యక్రమం తీసుకోవడం జరిగింది. సబ్ స్టేషన్ లేక విద్యుత్ అంతరాయం లేకుండాఉండేందుకు నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చాలా ఏళ్లుగా దళితులు ఆర్థికంగా, సామాజికంగా వెనక్కి నెట్టివేయ బడ్డారు. వీరిని ముందుకు తెచ్చి ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడాలని సీఎం కేసీఆర్ ఈ దళిత బంధు కార్యక్రమం చేపట్టారని అన్నారు. దళిత బంధు పథకం భావితరాలకు దోహదపడుతుంది. ఇద్దరు ముగ్గురు కలిసి ఒక యూనిట్ తీసుకొని సమిష్టిగా అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు డ్రైవర్లు ఉన్నవారు, నేడు ఓనర్లు అయ్యారని అన్నారు. అతి త్వరలో గ్రౌండింగ్ అన్ని పూర్తి చేస్తాం. అందరికి ఇవ్వడం జరుగుతుంది. దళిత బంధును యూనిట్లను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్ వి కర్ణన్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, కరీంనగర్ రూరల్ ఎంపీపీ, మరియు అధికారులు పాల్గొన్నారు.

## బస్‌పాస్‌ల చార్జీలు తగ్గించకపోతే విద్యార్థి ఉద్యమం తప్పదు

**చిగురుమామిడి జూన్ 11 (ప్రజామంటలు):** విద్యార్థులకు ఇచ్చే బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా జాయింట్ సెక్రెటరీ చట్ల సమ్మయ్య చిగురుమామిడి లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మార్చి నుండి నేటి వరకు మూడుసార్లు చార్జీల పెంపును సరైన నిర్ణయం కాదని టిఎస్ఆర్‌టిసి డీజిల్ సెస్ పేరుతో రూ. 5 జనరల్ బస్పాస్ చార్జీలు రూపాయలు 165 నుంచి



400 ఐదు కిలోమీటర్ల లోపు దూరానికి విద్యార్థుల బస్సులు 115 రూపాయలు నుంచి 150 రూపాయల వరకు మూడు కిలోమీటర్ల దూరానికి మూడు వందల ముప్పై ఐదు నుంచి ఐదు వందల యాభై రూపాయల వరకు పెంచడం దుర్మార్గ పరిస్థితిని చార్జీలు పెంచడం ద్వారా గ్రామీణ విద్యార్థుల పై తీవ్ర ప్రభావం చూపుతున్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని 195 రూపాయలు విద్యార్థుల బస్పాస్ ను 450 రూపాయలకు పెంచడంపై మండిపడ్డారు. అకడమిక్ ప్రారంభమవుతున్న ఈ క్రమంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విపరీతంగా ఫీజులు పెంచుతున్న పట్టించుకోని ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు పెంచడం పట్ల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదంతా పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కొమెరె సాయి, పులి అరవిందు, తాడ నారాయణరెడ్డి, అభినయ్ పాల్గొన్నారు.

## రేకొండ డెయిరీ నూతన అధ్యక్షునిగా నీల వెంకటయ్య

**చిగురుమామిడి జూన్ 11 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో కరీంనగర్ డెయిరీ నూతన పాలకవర్గం ను శనివారం ఎన్నుకున్నారు. నూతన పాలక వర్గం సూపర్ వైజర్లు సీత రవి,



అప్పాల మల్లయ్యల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా నీల వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్ లు గా ఏరుకొండ రమేష్, చందవేని కుమార స్వామి, కొత్తపల్లి అనిల్, పులవేని కిషన్, గందె తిరుపతి, రాధరపు కనుకయ్య, అల్లేపు కొమురయ్య, బొయిని అనిల్, రొంటాల చంద్రారెడ్డి లను డైరెక్టర్లు గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నీల వెంకటయ్య మాట్లాడుతూ.... కరీంనగర్ డెయిరీ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని, పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు సహకారంతో ముందుకు వెళ్తామన్నారు.రోజుకు దాదాపు 5 వందల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నట్లు వివరించారు. తన ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు, డైరెక్టర్లకు చైర్మెన్ వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జీనుకల భగత్, టెస్టర్ చెంచల ప్రభాకర్ సిబ్బంది, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆగని మట్టి, మొరం అక్రమ రవాణా

**రాయికల్ జూన్ 11 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు నుండి గత 10 రోజులుగా అక్రమంగా మట్టిని, మొరంను తరలిస్తూ చెర్లకొండాపూర్ మైతాపూర్ దారిలో అక్రమ మట్టి డంపులు నిల్వచేసిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. వేసవికాలం వచ్చిందంటే చాలు ప్రతి ఏటా చెరువు నుండి రైతుల పేరుతో మట్టిని తోడేస్తున్నారు.



అధికారులుకు పంట పొలాల్లోకి మట్టిని తరలిస్తూన్నామని ఇటుక బట్టీలకు తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. నిత్యం జేసిబి, 30 ట్రాక్టర్లతో మట్టిని, మొరంను తరలిస్తున్న అధికారుల చూపు మాత్రం ఆ వైపుగా పడటం లేదు. అక్రమ మట్టి, మొరం దందాఅధికారుల చేతివాటం వల్లే జరుగుతుందని పలువురు స్థానికులు చర్చించుకుంటున్నారు. రైతుల పేరుతో నిర్మాణ పనులకు సైతం మొరంను తరలిస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబదిత అధికారులు స్పందించి అక్రమ, మట్టి మొరం రవాణా కు అడ్డుకట్ట వేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# రాయికల్ గ్రంథాలయానికి నిధులు ఫుల్ - అభివృద్ధి నిల్

**రాయికల్ జూన్ 11 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణం మున్సిపాలిటీగా మారి 3 సంవత్సరాలు గడుస్తున్నా పట్టణ గ్రంథాలయం మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. పుస్తకాలు చెదలు పట్టి, మట్టిగా తయారు అవుతున్నాయి. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో లేక నిరుద్యోగ యువతకు రాయికల్ గ్రంథాలయం అందని ద్రాక్ష గానే మారింది. పుస్తకాల



గత 2 సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాయికల్ పట్టణ గ్రంథాలయాల నిర్మాణం కోసం భూమి, సొంత భవనం కేటాయించాలని ఉత్తర్వులు వచ్చిన ఇప్పటికి అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహించడం అధికారుల అలసత్వాని నిదర్శనం. గ్రంథాలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు అవుతున్న, ప్రజల నుంచి లైబ్రరీ సైన్స్ పన్ను పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యం.



– సామల్ల సతీష్

(యువజన సంఘాల సమితి డివిజన్ అధ్యక్షుడు)

సౌకర్యాల లేమితో పుస్తక పాఠకులకు అసంతృప్తే మిగులుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రకటనలు వెలువడటంతో పోటీ పరీక్షలకు నిరుద్యోగ యువత సన్నద్ధం అవుతోంది. ఆయా పరీక్షల్లో ప్రతిభ చాటడానికి శ్రమించాల్సి ఉంటుంది. అలాంటి వారికి గ్రంథాలయాలు ఎంతోగానో ఉపయోగపడుతాయి. ప్రభుత్వ ప్రకటనలతో అభ్యర్థులు సన్నద్ధమవుతున్నారు. విద్యార్హతకు తగ్గట్టుగా ఉద్యోగాలను సాధించాలనే పట్టుదలతో యువతీయువకులు ఉన్నారు. ఆయా శాఖల వారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల అవుతున్నాయి. గత 8 సంవత్సరాల నుండి ఉద్యోగ నోటిఫికేషన్ లు లేకపోవడంతో ప్రస్తుత పరిస్థితుల్లో తీవ్ర పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాయికల్ గ్రంథాలయంలో కావాల్సిన పుస్తకాలు ఉంటే నిరుద్యోగ యువతకు ఎంతగానో

**రాయికల్ మున్సిపాలిటీగా మారినప్పటి నుండి మౌలిక వసతులైన టేబుల్స్, కుర్చీలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కూడా లేకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగులకు ప్రస్తుతం గ్రంథాలయం చీకటి గదిలా మారిందేతప్ప ఉపయోగంలో లేదు.**



గుడికందుల ప్రదీప్

(ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థి)

ఉపయోగపడుతోంది.

గత సంవత్సరం మున్సిపాలిటీ నుండి 8 శాతం లైబ్రరీ పన్ను కింద కేటాయించిన 2 లక్షల రూపాయల చెక్కును గతంలోనే లైబ్రరీకి చెల్లించినట్లు సమాచారం.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు బూర్ల నరేష్

**కోరుట్ల టౌన్ 11 (ప్రజామంటలు):** కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బూర్ల నరేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీని పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. వాసవి ఒక ప్రకటనలో తెలిపారు. "కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆక్టివిటీస్ ఆఫ్ ఎస్.సి.సి.యల్ అండ్ ఎన్.టి.పి.సి. – ఏ స్టడీ ఆఫ్ ప్రి అండ్ పోస్ట్ ఎనాక్ట్ మెంట్ ఆఫ్ కంపెనీస్ ఆక్ట్, 2013" అనే అంశంపై ప్రొఫెసర్ అబ్దుల్ అజీమ్ పర్యవేక్షణలో పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ లో పి.హెచ్.డి. థీసిస్ సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ పి.హెచ్.డి. డిగ్రీ ని ప్రకటించినది. కోరుట్ల పట్టణానికి చెందిన బూర్ల నరేష్ తన ఇంటర్ మరియు డిగ్రీలను కోరుట్ల



ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పూర్తి చేసి మరియు ఎం.కాం. ను కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ నుండి పూర్తి చేశారు. ఎపిపిఎస్సి నిర్వహించిన నియామక పరిక్ష పలితాలలో స్టేట్ రెండవ ర్యాంక్ సాధించి 2013 సంవత్సరంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియామకమై ప్రస్తుతం తను చదివిన కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. వాసవి మాట్లాడుతూ... ఈ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి అధ్యాపకునిగా పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం సంతోషించదగ్గ విషయంగా పేర్కొన్నారు. అధ్యాపకులు డా. హరీష్ కుమార్, మల్లికార్జున్, డా. గాయత్రి, నీరజ, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ బూర్ల నరేష్ ను అభినందించారు.

## నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ బీజేపీ పార్టీ

**ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ**

**జనగామ జూన్ 10 (ప్రజామంటలు):** భారత దేశంలో నమ్మక ద్రోహానికి ఏకైక బ్రాండ్ అంబాసిడర్ బీజేపీ పార్టీయేనని, నమ్ముకున్న వాళ్ళని నట్టేట్ట ముంచడంలో బీజేపీని మించిన పార్టీ లేదని వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఎనిమిదేళ్లు అయినా జి.ఎస్.టి త్రిపుల్ తలాక్, పౌరసత్వ సవరణ, ఇబిసి బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించిన బీజేపీ ముప్పై ఏండ్లుగా మద్దతు ఇచ్చి మేనిఫెస్టోలో పెట్టుకున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును మాత్రం పార్లమెంట్ లో పెట్టకుండా మాదిగలకు ద్రోహం చేసిందని



కూడా సమస్యను పరిష్కరించకుండా ద్రోహం చేయ చూస్తుందని ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ మండిపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తలపెట్టిన మాదిగల సంగ్రామ యాత్ర నేటితో 4వ రోజుకు చేరుకుంది. గానుగుపహాడ్, పెద్దపహాడు, గోపిరాజు పల్లి మీదుగా తమ్మడపల్లి గ్రామానికి చేరుకుంది.. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన చైతన్య సమావేశాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ.... "ఎస్సీ వర్గీకరణకు ముప్పై ఏండ్లుగా బీజేపీ మద్దతు ప్రకటిస్తూ వస్తుంది. కానీ నేడు వర్గీకరణ సమస్యను పరిష్కరించాల్సిన అధికారం కలిగి ఉండి మౌనం వహిస్తున్నది. 2014 ఎన్నికల్లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ మేనిఫెస్టోలో పెట్టిన బీజేపీ, కేంద్రంలో గత ఎనిమిది ఏండ్లుగా అధికారంలో ఉండి వర్గీకరణ చేయకుండా మాదిగలకు ద్రోహం చేసిందని అన్నారు. బీజేపీ మీద కొండంత నమ్మకం పెట్టుకున్న మాదిగ సమాజాన్ని నమ్మించి ఘోరంగా మోసం చేసిందని అన్నారు. తమ ఎన్నికల మేనిఫెస్టోలో లేని అన్నారు. అందుకే బీజేపీ నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలబడుతుందని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనుకొంటున్న బీజేపీకి వర్గీకరణ చేయకపోతే మాదిగల పాపం తాకి రాజకీయంగా భూస్థాపితం అవుతుందని అన్నారు. అట్టడుగు మాదిగల కులానికే న్యాయం చేయలేని బీజేపీ ప్రజలకు ఏ మాత్రం న్యాయం చేయలేదని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికై బీజేపీ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి మలి దశ ఎస్సీ వర్గీకరణ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జులై రెండో తారీఖున సడక్ బంద్ జరుగుతుందని, దీనిని విజయవంతం చేసేందుకు మాదిగలు అంతా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం ప్రతినిధులు జిల్లా కో–కన్వీనర్లు బొట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, నేతలు పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, పొట్టి రమేష్ మాదిగ, మూటకోరు వెంకటేష్ మాదిగ, అల్వాల శ్రీకాంత్ మాదిగ, ఇనుముల ప్రభాస్ మాదిగ, కరుణాకర్ మాదిగ, రాజు మాదిగ తదితరులు ఉన్నారు.

# బీజేవైఎం బైక్ ర్యాలీలో ఉద్రిక్తత

**పర్మిషన్ లేదని అడ్డుకున్న పోలీసులు**

**సికింద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** నరేంద్రమోడీ ప్రధానిగా 8 ఏండ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం బన్సీలాల్పేట లో వికాస్ తీర్థ్ పేర నిర్వహించిన బైక్ ర్యాలీ ఉద్రిక్తతకు దారితీసింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా బైక్ నడిపి ప్రారంభించిన



ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం వివాదస్పదంగా మారింది. గత 3 రోజుల నుంచి తాము బైక్ ర్యాలీకి పర్మిషన్ అడుగుతున్నప్పటికీ స్థానిక మంత్రి తలసాని ఒత్తిడి మేరకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని బీజేవైఎం, బీజేపీ నాయకులు వాపోయారు. గతంలో కూడ బన్సీలాల్ పేటలో శాంతియుతంగా దీక్ష చేస్తుంటే పోలీసులు కావాలని దాన్ని భగ్నం చేసి, తమను అరెస్టు చేశారని వారు పేర్కొన్నారు.

**అరగంట సేపు ఆందోళన:**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెళ్ళిపోయిన తర్వాత బైక్ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. దాంతో పోలీసులతో బీజేవైఎం నాయకులు వాగ్వివాదానికి దిగడంతో తోపులాట చోటుచేసుకుంది. ఈసందర్భంగా సీఎం డౌన్..డౌన్, ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం.. దోపిడి రాజ్యం.. అంటూ కార్యకర్తలు ఆగ్రహంగా నినాదాలు చేశారు. దాదాపు అరగంటకు పైగా ఘర్షణ వాతావరణం తర్వాత పోలీసులు ఒక్కొక్కరిని వదిలిపెట్టారు. బీజేవైఎం జిల్లా ప్రెసిడెంట్ మద్దూరి శివాజీ , వైస్ ప్రెసిడెంట్ పవన్ పటేల్ ఆధ్వర్యంలో ర్యాలీ జబ్బర్ కాంప్లెక్స్ నుంచి జేబీఎస్ బస్టాండ్ వరకు కొనసాగింది. బైక్లు తమపైకి వేగంగా దూసుకొచ్చాయని, తమకు గాయాలైతే భాద్యత ఎవరిదని ఓ మహిళా ఎస్.ఐ. వాపోయారు. పోలీసులు టీఆర్ఎస్ నాయకుల డైరెక్షన్ లో పనిచేస్తూ, శాంతియుతంగా తాము చేసే కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న టీఆర్ఎస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బీజేవైఎం నేతలు శివాజీ, పవన్ లు అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ సందీప్, అధికార ప్రతినిధులు రఘురామ్, కార్యదర్శులు శివాజీ, ప్రశాంత్, రాజు, శ్రీకాంత్, ఆయుష్ తదితరులు పాల్గొన్నారు.



## అంతహ ప్రేరణ 4.0

**ది హాల్‌మార్క్ ఆఫ్ యాన్ ఎంటర్‌ప్రెన్యూర్**

హైద్రాబాద్ జూన్ 11 (ప్రజామంటలు): భవన్‌లోని వివేకానంద కాలేజ్ ఆఫ్ సైన్స్, హ్యుమానిటీస్ అండ్ కామర్స్ వ్యవస్థాపక డెవలప్‌మెంట్ సెల్, ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్, ఉస్మానియా యూనివర్శిటీ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌తో కలిసి శుక్రవారం జాతీయ స్థాయి వ్యాపార ప్రణాళిక పోటీ నాల్గవ ఎడిషన్‌ను "అంతహ ప్రేరణ 4.0 – ది హాల్‌మార్క్ ఆఫ్ యాన్ ఎంటర్‌ప్రెన్యూర్" పేరుతో నిర్వహించారు. జూన్ 2022 ఈవెంట్ ప్రాథమిక ఉద్దేశ్యం యువకులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల వినూత్న వ్యాపార ఆలోచనలను మౌఖికంగా చెప్పగలిగే వేదికను అందించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ చైర్మన్ ఎయిర్ సీఎండీ ప్రారంభించారు. (రిటైర్డ్) జె.ఎల్.ఎన్. శాస్త్రి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్ ఆదినా, స్టార్ట్ అప్ ఇన్నోవేషన్, టి. హబ్ వైస్ ప్రెసిడెంట్, గౌరవ అతిథిగా ఉస్మానియా టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ చెల్మల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. అశోక్, ఈడీ సెల్ కోఆర్డినేటర్ తిర్మల్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో 8 రాష్ట్రాల నుంచి 53 టీమ్‌లు భారీగా పాల్గొన్నాయి. వాలెడిక్టరీకి ముఖ్య అతిథిగా స్టూమార్గ్ వ్యవస్థాపకుడు చరణ్ లక్కరాజు హాజరయ్యారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

## క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జెడ్పీ చైర్మన్

**చిల్పూర్ జూన్ 11 (ప్రజామంటలు):** మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో 5వ విడత పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పల్లె ప్రగతి పనులను క్షేత్రస్థాయిలో



పర్యావేక్షించి నూతనంగా నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తో కలిసి పాల్గొన్న జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ఆ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల రఘుపతి, యంపిటిసి కుమార స్వామి, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రవీందర్, దిశ కమిటీ సభ్యులు రమేష్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్ బాబు, రంగు హరీష్, యంఆర్ట, యంపిడిఓ, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు రమేష్, గుర్రపు వెంకటేశ్వర్లు, వేంకట్ స్వామి, ఎడ్ల మహిపాల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి హరీష్ రావు

**హుస్నాబాద్ జూన్ 11 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని (సిహెచ్‌సి) పరిశీలించిన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు. అనంతరం ఆస్పత్రిలో వార్డులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను పరామర్శించి వైద్యుల పనితీరును గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల



అలసత్వం ప్రదర్శించ రాదని వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, నిరుపేదలు ప్రభుత్వాస్పత్రుల్లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరి వెంట రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మరియు టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతితో పల్లెలు బాగుపడ్డాయి

**– చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**మల్యాల జూన్ 11 (ప్రజామంటలు):** మల్యాల మండల కేంద్రంలో పల్లె ప్రగతిలో భాగంగా డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠదామలను చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ వెస్లీ, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి హరికృష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సరిగ్గ ఏడూ సంవత్సరాల క్రితం తెలంగాణ ఎట్లా ఉండే ఎప్పుడూ ఎట్లా ఉండే అప్పుడు



కరెంట్ ఎట్లా ఉండే ఇపుడు ఎట్లా ఉంది అపుడు ఉపాధి లేక వలసలు దుబాయ్ ముంబయి పోయేవాళ్ళు ఇపుడు వలసలు వాపసు వచ్చినయి. గతంలో నీళ్ల కోసం లైన్ లో మహిళలు నిలపడే వాళ్ళు ఇప్పుడు ఇంటి ఇంటికి నీళ్లు వస్తున్నాయి. పల్లె ప్రగతి కార్యక్రమం బృహత్తరమైన కార్యక్రమం అని అన్నారు. పల్లె ప్రగతి లో చర్చించిన ప్రతి అంశాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామ గ్రామాన స్మశాన వాటికలు నిర్మించడం జరిగిందని అన్నారు. పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా సీజనల్ అంటువ్యాధులు తగ్గాయని అన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తికి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో 95 శాతం అవార్డులు తెలంగాణ రాష్ట్రానికే దక్కాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్, ఎంపీడీవో శైలజ రాణి, మండల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'కార్తికేయ 2'లో ముగ్ధపాత్రలో అనుపమ



టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ వరుస విజయాలతో జోరుమీదున్నాడు. ప్రస్తుతం ఈ యంగ్ హీరో చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయ సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో నటిస్తున్నాడు. ఇటీవలే కార్తికేయ 2 నుంచి విడుదలైన మోషన్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా ఇందులో నటిస్తున్న హీరోయిన్ సహా ఇతర కీలక పాత్రలను పరిచయం చేసింది చిత్రబృందం. ఇటీవల 'సముద్రం దాచుకున్న అతిపెద్ద ప్రపంచ రహస్యం.. ఈ ద్వారకా నగరం అంటూ'.. హీరో నిఖిల్ వాయిస్‌తో వచ్చిన ఈ మోషన్ పోస్టర్ కార్తికేయ 2 మూవీపై ఆసక్తి రేపింది. అంతేకాదు, ఈ మోషన్ పోస్టర్‌పై ఇస్కాన్ (అంతర్జాతీయ శ్రీకృష్ణ భక్తుల సమితి) వైస్ ప్రెసిడెంట్ రామ్‌రధన్ దాస్ కార్తికేయ 2పై ప్రశంసల వర్షం కురిపించారు. కమర్షియల్ చిత్రాలతో పాటు విభిన్నమైన కథలతో నిర్మాణాన్ని కొనసాగిస్తూ విజయాలు సొంతం చేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై టి.జి. విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ కలిసి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే, మేకర్స్ తాజాగా ఈ సినిమాలోని పాత్రలను పరిచయం చేశారు. ఇందులో కార్తికేయగా నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ముగ్ధ పాత్రలో అనుపమ పరమేశ్వరన్ నటిస్తుంది. అలాగే, ముఖ్యమైన ధన్వంతరి పాత్రలో ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కనిపించనున్నారు. వీరితో పాటు శాంతనుగా ఆదిత్య మీనన్.. సదానంద పాత్రలో శ్రీనివాస్ రెడ్డి.. సులేమాన్ పాత్రలో వైవా హర్ష సందడి చేయనున్నారు. వీళ్ళ ఫస్ట్ లుక్స్ కూడా విడుదలయ్యాయి. కాగా, కార్తికేయ 2 అన్నీ కార్యక్రమాలు పూర్తి చేసుకొని జూలై 22న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## నిఖిల్ '18 పేజెస్'కి
# మోక్షం ఎప్పుడో?

పరిస్థితులు అనుకూలంగా వున్నా కొన్ని సినిమాలకు మాత్రం ఇంకా ప్రతికూల వాతావరణమే ఎదురవుతూ వుంటుంది. భారీ స్టార్ కాస్టింగ్ వున్న సినిమాల నుంచి పేరు లేని హీరోల సినిమాలు కూడా రిలీజ్ అవుతున్నా సరే కొన్నింటికి మాత్రం ఇంకా కాలం కలిసి రాదు. దీంతో అవి ఎప్పుడు బయటికి వస్తాయో తెలియని అయోమయ స్థితి ప్రేక్షకుల్లో.. ఆ సినిమాలో నటించిన హీరో అభిమానుల్లోనూ నెలకొంటుంది. ఇప్పుడు ఇదే పరిస్థితి '18 పేజెస్' సినిమా విషయంలోనూ ఎదురవుతోందా? అంటే ఇండస్ట్రీ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి.

నిఖిల్ హీరోగా నటించిన చిత్రం '18 పేజెస్'. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. స్టార్ డైరెక్టర్ సుకుమార్ కథ అందించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. 'కుమారి 21 ఎఫ్' ఫేమ్ సుకుమార్ శిష్యుడు పల్నాటి సూర్య ప్రతాప్ ఈ మూవీకి దర్శకుడు. క్రేజీ మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ సంగీతం అందించిన ఈ మూవీ ఎంతకూ బయటికి రావడం లేదు. కరోనా తగ్గి పెద్ద చిత్రాలు.. మీడియం రేంజ్ సినిమాలు చిన్న సినిమాలు థియేటర్లలో సందడి చేస్తున్నా ఈ మూవీ మాత్రం రిలీజ్ కు నోచుకోవడం లేదు. షూటింగ్ పూర్తయి రిలీజ్ కి రెడీగా వున్నా ఈ మూవీ రిలీజ్ పై మేకర్స్ నుంచి ఎలాంటి అప్ డేట్ బయటికి రావడం లేదు. ఈ మూవీ కంటే ఆలస్యంగా మొదలైన 'కార్తికేయ 2' జూలైలో రిలీజ్ కి రెడీ అయిపోతోంది. ఇప్పటికే టీజర్ ని కూడా విడుదల చేశారు. కీలక పాత్రలని పరిచయం చేస్తూ తాజాగా ఓ మోషన్ వీడియోని కూడా విడుదల చేశారు. హీరోగా తనకు పేరు తెచ్చిన సినిమా కావడంతో 'కార్తికేయ2' పై హీరో నిఖిల్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. బాలీవుడ్ నటుడు



అనుపమ్ ఖేర్ తొలిసారి నటించిన తెలుగు సినిమా ఇది. అంతే కాకుండా ద్వారక నేపథ్యంలో కృష్ణుడి రహస్యాన్ని చేధించే కథగా ఈమూవీని రూపొందించడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. పైగా ఈ మూవీని పాన్ ఇండియా వైడ్ గా ఐదు భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఆ కారణంగా నిఖిల్ ఈ మూవీపై ప్రత్యేక శ్రద్దని చూపిస్తున్నారు. నిఖిల్ నటించిన సినిమాకు ఇంత జరుగుతున్నా అతనితో నిర్మించిన '18 పేజెస్' గురించి మాత్రం గీతార్ట్స్ 2 నుంచి ఎలాంటి అప్ డేట్ లేకపోవడం పలువురిని విస్మయానికి గురిచేస్తోంది.

## కేజీఎఫ్ నిర్మాతల నుంచి మరో క్రేజీ ప్రాజెక్ట్..
# 'టైజన్' టైటిల్

కేజీఎఫ్ నిర్మాతల నుంచి మరో పాన్ ఇండియా చిత్రం రాబోతోంది. హోంబలే ఫిలింస్ నిర్మాణ సంస్థ నుంచి నిర్మాత విజయ్ కిరంగదూర్ అందించిన కేజీఎఫ్ సిరీస్ ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని అందుకున్నాయి. ఈ చిత్రాలతో ఒక్కసారిగా సౌత్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా మారింది. ప్రస్తుతం వీరి నుంచి అన్నీ భారీ చిత్రాలే రాబోతున్నాయి. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సలార్ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రశాంత్ నీల్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ




సినిమాలో శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే, హోంబలే వారు కేవలం కన్నడ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా మిగతాభాషల్లో కూడా చిత్రాలను నిర్మించేందుకు సిద్ధమవున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తో పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ విషయాన్ని తాజాగా హోంబల్ ఫిలిమ్స్ అధికారికంగా వెల్లడించింది. ఈ చిత్రాన్ని కూడా తెలుగు, తమిళ, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేయబోతున్నట్లుగా ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేసి క్లారిటీ ఇచ్చారు. ఇక ఈ సినిమాకు 'టైజన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. సీరియస్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాకు ఆయనే దర్శకత్వం వహిస్తుండటం విశేషం. పృథ్వీరాజ్‌కు మలయాళంలో మాత్రమే కాకుండా మిగతా సౌత్ భాషలలోనూ మంచి ఆదరణ ఉంది. కాబట్టి ఖచ్చితంగా 'టైసన్' పాన్ ఇండియా లెవల్‌లో భారీ హిట్ సాధిస్తుందని మేకర్స్ ధీమాగా ఉన్నారు.

## లోకేష్ కనగరాజ్ ఇక నుండి ప్రతి సినిమాలో అదే తీరు...!

ఇటీవల విడుదల అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న 'విక్రమ్' సినిమా యొక్క దర్శకుడి గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. లోకేష్ కనగరాజ్... ఈ పేరు పాన్ ఇండియా రేంజ్ లో మారుమ్రోగుతోంది. రాజమౌళి మరియు ప్రశాంత్ నీల్ ల రేంజ్ లో లోకేష్ కనగరాజ్ గురించి మాట్లాడుకోవడం మనం వింటూనే ఉన్నాం. హాలీవుడ్ మార్క్ స్క్రీన్ ప్లే మరియు పాత్రల కంటిన్యూషన్ ను లోకేష్ కనగరాజ్ ఇండియన్ సినీ ప్రేక్షకులకు చూపిస్తూ తనదైన శైలిలో సక్సెస్ లను దక్కించుకుంటున్నాడు. విక్రమ్ సినిమాలో తన గత చిత్రం ఖైదీ యొక్క పాత్రను ఇన్వాల్వ్ చేయడం ద్వారా ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేసిన లోకేష్ కనగరాజ్ ముందు ముందు తాను చేయబోతున్న ప్రతి సినిమాలో కూడా ఇలాగే ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. లోకేష్ తదుపరి సినిమా ను తమిళ సూపర్ స్టార్ విజయ్ తో చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ తర్వాత ఖైదీ 2 సినిమాను మొదలు పెట్టబోతున్నాడని తెలుస్తోంది. భవిష్యత్తులో విక్రమ్ సినిమాకు కూడా సీక్వెల్స్ ను తీయాలని భావిస్తున్నట్లుగా లోకేష్ కనగరాజ్ భావిస్తున్నాడు. మొత్తానికి లోకేష్ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు.. ఇక నుండి చేయబోతున్న ప్రతి సినిమాకు కూడా ఒకదానితో ఒకటి లింక్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు. ఇలా కొన్ని హాలీవుడ్ సినిమాల్లో మాత్రమే చూస్తాం. తెలుగు లేదా ఇండియన్ సినిమా స్క్రీన్ పై ఇలాంటి కాన్సెప్ట్ తో సినిమాలు రాలేదు. తెలుగు లో కూడా లోకేష్ కనగరాజ్ సినిమాలు చేసేందుకు సిద్ధం అవుతున్నాడట.



## షూటింగ్ పూర్తి చేసుకున్న
# 'పక్కా కమర్షియల్'..

మాచో హీరో గోపీచంద్ ఇటీవల 'సీటీమార్' సినిమాతో వచ్చి కమర్షియల్ హిట్ అందుకున్నారు. ప్రస్తుతం 'పక్కా కమర్షియల్' అనే సినిమాలో నటిస్తున్నారు. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో బబ్లీ బ్యూటీ రాశిఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయింది. అల్లు అరవింద్



సమర్పణలో జీఏ2 పిక్చర్స్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై బన్నీవాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై1, 2022న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రబృందం. ఇప్పటికే, 'పక్కా కమర్షియల్' సినిమా నుంచి రెండు పాటలను, టీజర్‌ను వదిలారు. ఈ క్రమంలోనే ఇటీవల ట్రైలర్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఇక జూన్ 12న థియేట్రికల్ ట్రైలర్‌ను రిలీజ్ చేయనున్నారు. అయితే, ఈ మూవీకి సంబంధించిన చిత్రీకరణ మొత్తం పూర్తైంది. తాజాగా ఈ విషయాన్ని చిత్ర బృందం తెలుపుతూ ఓ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కాగా, ఈ సినిమాలో గోపీచంద్, రాశి ఇద్దరూ లాయర్లుగా కనిపించనున్నారు. గోపీచంద్ ఇప్పటివరకు నటించిన సినిమాలకంటే కూడా 'పక్కా కమర్షియల్' మూవీలో చాలా స్టైలిష్‌గా కనిపించబోతున్నారు. దర్శకుడు మారుతి నుంచి ప్రేక్షకులు ఆశించే వినోదంతో పాటు గోపీచంద్ యాక్షన్ అలాగే, కమర్షియల్ హంగులు కూడా సినిమాలో ఉన్నాయని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో సత్యరాజ్, రావు రమేశ్, సప్తగిరి తదితరులు నటించారు. ఈ సినిమాకు జేక్స్ బిజాయ్ సంగీతం అందిస్తున్నారు.

## సినిమాల్లోకి రాకుంటే
# చదువు కొనసాగించేదాన్ని : సాయిపల్లవి

ఓవైపు నటనా ప్రాధాన్యమున్న పాత్రలు.. మరోవైపు కమర్షియల్ కథలు.. రెండిటినీ బ్యాలెన్స్ చేసుకుంటూ వరుస విజయాలతో కెరీర్ లో ముందుకెళ్తున్నారు సాయిపల్లవి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన ఇష్టాయిష్టాలను చెప్పుకొచ్చారు. తనకు 23ఏళ్ల వయసులోనే పెళ్లి అయిపోతుందని, 30ఏళ్లు వచ్చేసరికి ఇద్దరు పిల్లలు ఉంటారని తాను భావించినట్లు తెలిపారు. ఒకవేళ సినిమా ఇండస్ట్రీకి రాకపోయి ఉంటే చదువు కొనసాగించేదానిని అని చెప్పారు.



ఇంకా పలు విషయాలను తెలిపారు.'అమ్మానాన్న తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటావా అని అంటుంటారు. ఎందుకంటే మేము మాట్లాడుకునే సమయంలో నేను తెలుగులో మాట్లాడేస్తుంటాను. నాకు ఏదైనా నచ్చకపోతే ఆ దారిలో వెళ్లను. ఇండస్ట్రీ నచ్చకపోయి ఉంటే చదువుకొనసాగించేదాన్ని. ఇక పొట్టి బట్టలు వేసుకోవడం తప్పు అని అనను. చూసే విధానం ఎప్పుడు మారుతుందో అప్పుడు కాన్ఫిడెన్స్ వచ్చేస్తుంది. చిరంజీవి 'ముఠామేస్త్రి' సినిమాలోని ఓ స్టెప్పు వేయడానికి ఎన్నో సార్లు ట్రై చేశా. అలాగే నడక కలిసిన నవరాత్రి పాటలోని స్టెప్ కూడా చాలా ఇష్టం. ఫిదా సినిమా నుంచి నా డబ్బింగ్ నేనే చెప్పుకుంటున్నా.' అని సాయిపల్లవి పేర్కొంది. కాగా, సాయిపల్లవి నటించిన 'విరాటపర్వం' జూన్ 17న విడుదల కానుంది.

# జస్టిన్ బీబర్‌కు అరుదైన వ్యాధి..
## ఆందోళనలో అభిమానులు

కెనడియన్ సింగర్ జస్టిన్ బీబర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడికి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. జస్టిన్ పాటలంటే చెవి కొసుకునేవారు ఇండియాలో సైతం ఉన్నారు. చిన్న వయసులోనే బేబీ.. బేబీ అంటూ పాడి ఎంతో మంది సంగీత ప్రియుల హృదయాలను గెలుచుకున్నాడు. అంతగా తన గాత్రంతో ఆకట్టుకున్న జస్టిన్ తాజాగా ఓ షాకింగ్ న్యూస్ చెప్పాడు. తాను పాక్షిక పక్షవాతానికి గురైనట్టు ప్రకటించాడు. ఈ మేరకు జస్టిన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశాడు. 'చాలా ముఖ్యమైనది దయచేసి చూడండి.. నా కోసం ప్రార్థించండి' అంటూ పోస్ట్ చేసిన ఈ వీడియోలో జస్టిన్ తాను అరుదైన వ్యాధితో



భాధపడుతున్నట్లు వెల్లడించాడు. 'నేను రామ్ సే హంట్ సిండ్రోమ్ భారిన పడ్డాను. ఈ వ్యాధి వల్ల నా ముఖ భాగంలోని నాడీ వ్యవస్థ దెబ్బతిన్నది. దీంతో ముఖం పక్షపాతానికి గురైంది. కదలికలు సరిగా లేవు. కుడి కన్ను ఆర్పలేకపోతున్నా' అని చెప్పుకొచ్చాడు. దీని శరీరం కూడా మెల్లిగా శక్తి లేకుండా పోతుంది. తనలో ఈ వ్యాధి లక్షణాలో కాస్తా ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకే తాను వరల్డ్ టూర్ క్యాన్సల్ చేసుకున్నానని చెప్పాడు. 'టొరంటో, వాషింగ్టన్ డీసీ, ఇండియా టూర్ రద్దు చేసుకున్నాను. పూర్తిగా కోలుకునే వరకు ఎటువంటి సంగీత ప్రదర్శనలు చేయాలేను' అని తెలిపాడు.

కాగా ఈ రామ్‌సే హంట్ సిండ్రోమ్ అనేది ఒక అరుదైన నాడీ సంబంధిత వ్యాధి. సాధారణంగా చెవి, నోటి భాగంలోని నరాలపై ప్రభావం చూపుతుంది. ఈ కారణంగా ముఖ భాగం పక్షవాతాని గురవుతుంది. ముఖ పక్షవాతం బారినపడినవారిలో ఒకవైపు ముఖ కదలికలు మెల్లిమెల్లిగా తగ్గిపోతుంది. ప్రస్తుతం బీబర్ ఇదే సమస్యతో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి కారణంగా కొన్నిసార్లు వినికిడి లోపం కూడా రావొచ్చు. పిల్లలు, పెద్దల్లో చికెన్‌పాక్స్ వ్యాధికి కారణమయ్యే వైరసే ఈ రామ్‌సే హంట్ సిండ్రోమ్. ప్రతీ 1 లక్ష మందిలో ఐదు నుంచి 10 మంది మాత్రమే

# 'ప్రిన్స్' హీరోయిన్ ఫస్ట్‌లుక్ రిలీజ్

ఉక్రెయిన్ బ్యూటీ మరియ ర్యాబోషప్కకి సుమతీ శతకం బోధిస్తున్నారు హీరో శివ కార్తికేయన్. 'జాతిరత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వంలో శివకార్తికేయన్, ర్యాబోషప్క జంటగా నటిస్తున్న చిత్రం 'ప్రిన్స్'. సోనాలీ నారంగ్ సమర్పణలో సునీల్ నారంగ్, డి.సురేశ్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాలోని ర్యాబోషప్క ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేసింది చిత్రయూనిట్. తన ప్రేయసి ర్యాబోషప్కకి ప్రిన్స్ హ్యాపీగా సుమతీ శతకం




బోధిస్తున్నట్లుగా పోస్టర్ చూస్తే తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న ఈ సినిమాను వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 31న థియేటర్స్‌లో రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com